KADILIMCHE VAARTHA Telugu daily
కదిలించే వార్త
తెలుగు దినపత్రిక
TV6 NATIONAL NEWS CHANNEL
సంపుటి : 10 సంచిక : 206 ఆదివారం 12 ఏప్రిల్ 2026 పేజీలు 8 వెల : 05

## క్రిమినల్‌తో రాజకీయాలు చేసేటప్పుడు చాలాజాగ్రత్తగా ఉండాలి




# గృహ గణనలో ఇప్పటికే 5.72 లక్షల కుటుంబాల సెల్ఫ్ ఎన్యుమరేషన్




- స్మార్ట్‌గా, సౌకర్యవంతంగా లక్షలాది కుటుంబాల స్వీయ గణన
- జనగణన డిజిటల్ సదుపాయాల్లో పెరుగుతున్న ప్రజా భాగస్వామం
- 5.72 లక్షల కుటుంబాల సెల్ఫ్ ఎన్యుమరేషన్ : ఆర్‌జీఐ
- ప్రత్యేక మొబైల్ యాప్ – ప్రతీ కుటుంబానికి 33 ప్రశ్నలు
- తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో సెల్ఫ్ ఎన్యుమరేషన్ వేర్వేరు తేదీల్లో జరగనుంది
- ఆంధ్రప్రదేశ్‌లో సెల్ఫ్ ఎన్యుమరేషన్ కాలపరిమితి ఏప్రిల్ 16 నుంచి ఏప్రిల్ 30 వరకు ఉంటుంది.



## ఎన్నికల వేళ మోదీ గిమ్మిక్కులు

- నియోజకవర్గాల పునర్విభజనతో పెను ముప్పు: ఖర్గే
- మహిళా రిజర్వేషన్ల అమలులో కుట్ర
- నియోజక వర్గాల పునర్విభజనపై విపక్షాల ఉమ్మడి పోరుకు ఖర్గే పిలుపు

# ముంచేస్తోన్న డ్రగ్స్




- పల్లెల్లోనూ పెరిగిన గంజాయి వినియోగం
- ఈగల్ ఫోర్స్ సర్వేలో సంచలన విషయాలు
- పల్లెల్లోనూ విరివిగా గంజాయి సరఫరా
- మత్తుకు బానిసవుతున్నవారిలో 35 ఏళ్ల లోపు వారే అధికం
- అవగాహన లేక పెరుగుతున్న మత్తు వినియోగం
- విద్యాభ్యాసం నుంచే అవగాహన కల్పించాలంటున్న నిపుణులు



హైదరాబాద్

రంగుల కలలతో సాగిపోవాల్సిన యువత ప్రస్తుతం మత్తు ఊబిలో కూరుకుపోతోంది. ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాల్సిన వయస్సులో మత్తుకు బానిసవుతున్నారు. ఒకప్పుడు మహానగరాలకే పరిమితమైన మాదక ద్రవ్యాల వినియోగం నేడు పల్లెలకు కూడా ఎగబాకుతోంది. మత్తు సామ్రాజ్యాన్ని కూకటి వేళ్లతో పెకిలించేందుకు రంగంలోకి దిగిన ఎలైట్ యాక్షన్ గ్రూప్ ఫర్ డ్రగ్‌లా ఎన్‌ఫోర్స్‌మెంట్ (ఈగల్) ఫోర్స్ తాజా సర్వేలో సంచలన విషయాలు బయటపడ్డాయి. ఇంతకీ సర్వేలో వెలువడిన విషయాలేంటి మత్తు పదార్థాలకు బానిసవుతున్న వారిలో ఎక్కువగా ఎవరున్నారు - మిగతా3లో

### ధనిక రాష్ట్రాన్ని అప్పగిస్తే..

## రూ.8 లక్షల కోట్ల అప్పు ఎందుకు?

- మంత్రి జూపల్లి కృష్ణారావు
- నీళ్లు లేని చోట మాత్రం పదేళ్లలో అనేక ప్రాజెక్టులు కట్టారు
- పాలమూరు ప్రాజెక్టు కాలువలకు ఇంకా అనుమతే రాలేదు
- పాలమూరు ప్రాజెక్టుపై రాజకీయాలు చేస్తోంది మీరా? మేమా?






## పాకిస్థాన్ గూఢచార మాడ్యూల్ గుట్టురట్టు చేసిన దిల్లీ పోలీసులు

- 'సీసీటీవీ'లతో సైనికుల కదలికలపై నిఘా పెట్టిన ఉగ్రముఠా
- పాకిస్థాన్ హ్యాండర్లతో ఉగ్రముఠాకు సంబంధాలు
- 11 మంది అరెస్టు– సాంకేతికతను ఉపయోగించి సైనిక కదలికలపై నిఘా

## మహిళలకు, నిరుద్యోగులకు రూ.3000 ఆర్థిక సాయం

- చొరబాట్లపై ఉక్కుపాదం
- బంగాల్ బీజేపీ మేనిఫెస్టో ఇదే!
- సోనార్ బంగ్లా రోడ్ మ్యాప్
- బంగాల్ ఎన్నికల కోసం 15 అంశాలతో బీజేపీ మేనిఫెస్టో విడుదల



### అన్నా నన్ను దేవుడే పంపిండు మీతో కలిసి

# పని చేయమని..

- జీవన్‌రెడ్డి భావోద్వేగం
- ' తెలంగాణకు నష్టం జరుగుతున్న సమయంలో మీతో కలిసి పనిచేయాల్సిన అవసరమున్నది
- మీతో కలిసి పనిచేయమని దేవుడే నన్ను మీదగ్గరికి పంపించిండు
- చాలా గ్యాప్ తర్వాత ఇన్నాళ్ల కైనా మీతో కలిసిపనిచేసే అవకాశం రావడం సంతోషంగా ఉంది'



సిద్దిపేట

బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్య మంత్రి కేసీఆర్‌ను మాజీ మంత్రి టి. జీవన్ రెడ్డి శుక్రవారం మర్యాదపూర్వకంగా భేటీ అ య్యారు. ఈ సందర్భంగా జీవన్‌రెడ్డి కేసీఆర్ ను పలకరిస్తూ భావోద్వేగానికి లోనయ్యారు. 'అన్నా.. నన్ను దేవుడే పంపిండు. మీతో కలిసి పని చేయమని' అంటూ కేసీఆర్‌ను ఆప్యాయంగా ఆలింగనం చేసుకున్నారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైఖరిని నిరసిస్తూ కాంగ్రెస్‌కు రాజీనామా చేసిన జీవన్ రెడ్డి , కుమారులు, జగిత్యాల జడ్పీ మాజీ చైర్ పర్సన్ వసంత సురేశ్ దంపతులు కేసీఆర్‌ను కలిసినవారిలో - మిగతా3లో



## రాజ్యసభ సభ్యునిగా ప్రమాణ స్వీకారం చేసిన నీతీశ్ కుమార్

- నీతీశ్ చేత ప్రమాణస్వీకారం చేపించిన రాజ్యసభ ఛైర్మన్ సీపీ రాధాకృష్ణన్
- హిందీలో ప్రమాణం చేసిన నీతీశ్ కుమార్
- కార్యక్రమానికి హాజరైన కేంద్రమంత్రులు జేపీ నడ్డా, నిర్మలా సీతారామన్

## ఇంధన భద్రతపై గల్ఫ్ దేశాలతో చర్చలు

- పశ్చిమాసియాలోని పరిణామాలను నిశితంగా పరిశీలిస్తున్నాం
- దేశ ఇంధన భద్రతను బలోపేతం చేసేందుకు కేంద్ర మంత్రులు గల్ఫ్ దేశాల్లో పర్యటిస్తున్నారు
- భారత విదేశాంగ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జయస్వాల్

### ఆర్టీసీ ఉద్యోగులకు

# శుభవార్త

### డీఏ 2.1 శాతం పెంచుతున్నట్లు ప్రకటించిన మంత్రి పొన్నం

- ఆర్టీసీ ఉద్యోగులకు ప్రస్తుతం ఉన్న 50.7 శాతం డీఏను 52.8 శాతానికి పెంపు
- ఈ ఏడాది జనవరి 1 నుంచి వర్తింపు
- రూ.2.82 కోట్ల అదనపు భారం
- ఉద్యోగులకు రూ. కోటి ప్రమాద బీమా
- పెరిగిన డీఏను వరుసగా మూడు నెలలకు ఒక్కో నెలలో సప్లిమెంటరీ బిల్స్ ద్వారా ప్రభుత్వం ఉద్యోగుల ఖాతాల్లో జమ




హైదరాబాద్

తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులకు ప్రభుత్వం తీపి కబురు అందించింది. ఉద్యోగుల డీఏను 2.1 శాతం పెంచుతున్నట్లు శుక్రవారం రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. పెరిగిన డీఏ ఈ ఏడాది జనవరి నుంచే అమలు అవుతుందని స్పష్టం చేశారు. ఇంతకు ముందు ఆర్టీసీ - మిగతా3లో

# ఎన్నికల వేళ మోదీ గిమ్మిక్కులు



మహిళా రిజర్వేషన్ల అమలు విషయంలో మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే శుక్రవారం తీవ్రంగా ఖండించారు. మహిళా రిజర్వేషన్ల చట్టాన్ని అమలు చేసేందుకు మోదీ సర్కార్ ప్రతిపాదించిన నియోజక వర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) ప్రక్రియ తీవ్ర పరిణామాలకు దారితీస్తుందని పేర్కొన్నారు. అంశంపై విపక్ష పార్టీలన్నింటితో కలిసి ఒక ఉమ్మడి వ్యూహాన్ని రూపొందిస్తామని, అందరం కలిసి ఐక్యంగా ముందుకు సాగుతామని ఆయన స్పష్టం చేశారు. కేవలం రాజకీయ ప్రయోజనం కోసమే మోదీ ప్రభుత్వం ఏప్రిల్? 16 నుంచి ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలు నిర్వహిస్తోందని ఖర్గే ఆరోపించారు. మహిళా రిజర్వేషన్ సవరణ బిల్లును అత్యంత వేగంగా ఆమోదించేందుకు మోదీ సర్కార్ ఆసక్తి చూపుతోం దని, ఇది ఎన్నికల ప్రవర్తనా నియమావళి (ఎంసీసీ)ని పూర్తిగా ఉల్లంఘించడమేనని ఆయన అన్నారు. దిల్లీలో జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సమావేశంలో మాట్లాడు తూ ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. అంతేకాదు, ప్రభుత్వం ప్రతిపాదించిన సవరణలు దేశ ఎన్నికల వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూసే అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రధాన కార్యాలయం 'ఇందిరా భవన్'లో మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులు ప్రియాంక గాంధీ, కేసీ వేణుగోపాల్, జైరాం రమేశ్, సచిన్ పైలట్?, కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, తెలంగాణా సీఎం రేవంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ విధంగా పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలకు ముందు కాంగ్రెస్ సీడబ్ల్యూసీ జరగడం ప్రాధాన్యత సంతరించుకుంది.

**అంత హడావుడి ఎందుకు?**

మోదీ సర్కార్ పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో కీలక బిల్లులను ప్రవేశపెట్టడానికి సిద్ధమవుతోంది. అందులో 2029 పార్లమెంట్ ఎన్నికలకు ముందే మహిళా రిజర్వేషన్ చట్టాన్ని అమలు చేయడంతోపాటు, లోకసభ స్థానాల సంఖ్యను ప్రస్తుతం ఉన్న 543 నుంచి 816కు పెంచి, అందులో 273 స్థానాలను మహిళలకు కేటాయించేలా బిల్లులు పెట్టనున్నారు. కాగా, 2029 ఎన్నికల నాటికి మహిళా రిజర్వేషన్లు అమలు చేసేందుకు, లోక్‌సభ స్థానాలకు పెంచేందుకు సంబంధించిన ముసాయిదా బిల్లులకు కేంద్ర మంత్రివర్గం బుధవారమే ఆమోదం తెలిపినట్లు సమాచారం. అయితే ఇదంతా ప్రధాని నరేంద్ర మోదీ ప్రస్తుత తమిళనాడు, బంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో రాజకీయంగా లబ్ది పొందడం కోసమే చేస్తున్నారని కాంగ్రెస్ సహా విపక్షాలు అన్నీ విమర్శిస్తున్నాయి.

**ప్రమాదకర పరిణామాలకు దారితీయెచ్చు!**

కాగా, ప్రభుత్వం హడావుడిగా చేపడుతున్న డీలిమిటేషన్ ప్రక్రియ ప్రమాదకరమైన పరిణామాలకు దారితీస్తుందని కాంగ్రెస్ కమ్యునికేషన్ ఇన్?ఛార్జ్? జనరల్ సెక్రటరీ జైరాం రమేశ్ హెచ్చరించారు. ప్రస్తుతమున్న నియోజకవర్గాల సంఖ్య విషయంలో తాము ఎలాంటి అస్థిరత కలగకూడదని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో పార్లమెంటరీ, అసెంబ్లీ నియోజక వర్గాల పునర్విభజన విషయంలో రాజ్యాంగాన్ని సవరించడానికి ఎలాంటి తొందరపాటు చర్యలు తీసుకోవద్దని కాంగ్రెస్ కేంద్రాన్ని హెచ్చరించింది. ఇది చాలా సున్నితమైన అంశమని, ఈ ప్రక్రియ వల్ల తమిళనాడు, కేరళ వంటి రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం జరిగే అవకాశం ఉన్నం దున ప్రభుత్వం జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించింది. వీటితోపాటు పశ్చిమాసియా ఉద్రిక్తతలు గురించి, అమెరికా, ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య జరిగిన కాల్పుల విరమణ ఒప్పం దం గురించి కూడా సీడబ్ల్యూసీలో కాంగ్రెస్ సమీక్షించింది. ఈ విషయంలో మోదీ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపై మండిపడింది. కాల్పుల విరమణ విషయంలో పాకిస్థాన్ కీలక పాత్ర పోషించిందని, తద్వారా విదేశాంగ విధానంలో మన దేశం వెనుకబడేలా మోదీ సర్కార్ చేసిందని దుయ్యబట్టింది. కాల్పుల విరమణ చర్చల విషయంలో ప్రధాని మోదీ ఎక్కడా ఎందుకు కనిపించలేదని ప్రశ్నించింది.

# పాకిస్థాన్ గూఢచార మాడ్యూల్ గుట్టురట్టు చేసిన దిల్లీ పోలీసులు

భారీ టెర్రర్ మాడ్యూల్‌ను దిల్లీ పోలీసుల స్పెషల్ సెల్ శుక్రవారం ఛేదించింది. పాకిస్థాన్‌కు గూఢచర్యం చేస్తున్న 11 మందిని అధికారులు అరెస్టు చేశారు. పాకిస్థాన్‌కు చెందిన ఇంటర్ సర్వీసెస్ ఇంటెలిజెన్స్(ఐఎస్ఐ) కనుసన్నల్లో ఈ ముఠా పని చేస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ ముఠా ప్రధానంగా గూఢచర్యం, ఆయుధాల అక్రమ రవాణా, సైనిక స్థావరాలపై రహస్య పరిశీలన వంటి కార్యకలాపాల్లో నిమగ్నమై ఉందని అధికారులు తెలిపారు. ఈ ముఠా సైనిక స్థావరాల కదలికలను కనిపెట్టడానికి సోలార్ పవర్‌తో నడిచే సీసీటీవీ కెమెరాలను రహస్యంగా ఏర్పాటు చేసినట్లు గుర్తించిన అధికారులు విస్తుపోయారు. పంజాబ్, హరియాణ, జమ్ముక శ్మీర్, రాజస్థాన్ రాష్ట్రాల్లోని సున్నిత ప్రాంతాల వద్ద సౌరశక్తితో పనిచేసే సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు పోలీసుల దర్యాప్తులో తెలిసింది. ఇప్పటివరకు దాదాపు 9 కెమెరాలను గుర్తించి వాటిని స్వాధీనం చేసుకున్నారు అధికారులు. ఈ కెమెరాలు మొబైల్ యాప్‌ల ద్వారా పాకిస్థాన్‌లో ఉన్న హ్యాండ్లర్లకు లైవ్ వీడియో పంపుతున్నట్లు అధికారులు వెల్లడించారు. ఫేక్ ఐడీలతో సిమ్ కార్డులు తీసుకుని ఈ వ్యవస్థను నిర్వహించినట్లు తెలిసింది. ఈ ముఠా పంజాబ్‌లోని జలంధర్, పఠాన్‌కోట్, కపూర్తల, పాటియాలా, మోగా, హరియాణాలో అంబాలా, జమ్ముకశ్మీర్‌లో కథువా, రాజస్థాన్‌లో బికానేర్, అల్వార్ వంటి ప్రాంతాల్లో కెమెరాలు అమర్చినట్లు గుర్తించారు. ఈ ప్రాంతాల్లో సైనిక దళాల రాకపోకలు ఎక్కువగా ఉండటం, అంతర్జాతీయ సరిహద్దులకు సమీపంగా ఉండటం వల్లే ముఠా వాటిని లక్ష్యంగా ఎంచుకున్నట్లు తెలుస్తోంది.




**రెండు ఆపరేషన్స్**

పోలీసులు ఈ ఉగ్రముఠాను రెండు ఆపరేషన్స్‌లో ఛేధించారు. స్పెషల్‌సెల్ నార్త్ రేంజ్ బృందాల నేతృత్వంలో జరిగిన మొదటి ఆపరేషన్‌లో పంజాబ్, దిల్లీకి చెందిన ఆరుగురిని అరెస్ట్ చేసినట్లు అధికారులు తెలిపారు. వీరివద్ద నుంచి 9 సీసీ కెమెరాలు, 4 తుపాకులు, 24 కార్ట్రిడ్జ్‌లు స్వాధీనం చేసుకున్నారు. ఇంటెలిజెన్స్ సమాచారం మేరకు సౌత్ వెస్ట్ రేంజ్ నిర్వహించిన రెండో ఆపరేషన్‌లో పంజాబ్‌లో మరో ఐదుగురిని అరెస్టు చేశారు. ఈ సందర్భంగా పోలీసుల విచారణలో నిందితులు కీలక విషయాలను వెల్లడించారు. ఆయుధాలు, మాదకద్రవ్యాల స్మగ్లింగ్ ద్వారా వచ్చే డబ్బుతో తమను ఈ నెట్‌వర్క్‌లోకి ఆకర్షింపజేశారని నిందితులు పోలీ సుల విచారణలో పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, పంజాబ్‌లోని తార్న్ తారన్‌కు చెందిన మన్‌ప్రీత్ సింగ్ అనే వ్యక్తి ఈ ముఠాలో ప్రధాన నిందితుడిగా పోలీసులు గుర్తించారు. మన్‌ప్రీత్ పాక్ హ్యాండ్లర్లతో నేరుగా సంబంధాలు కొనసాగిస్తూ ఆయుధాల సరఫరా, కమ్యూనికేషన్ వ్యవస్థను సమన్వయం చేయడంలో ఇతను కీలక పాత్ర పోషించినట్లు తెలిపారు.

**కీలక ప్రాంతాల్లో రెక్కీ నిర్వహించి పాక్?కు చేరవేత**

దీర్ఘకాలిక గూఢచార కార్యకలాపాలను కొనసాగించడానికి స్థానిక యువతను నియమించుకోవడం, వారితో తమ నెట్ వర్క్‌ను విస్తరించడం వంటి బాధ్యతలను కూడా ఈ మాడ్యూ ల్‌కు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు. నిందితుల్లో కొందరు ఆర్మీ కంటోన్మెంట్ల వద్ద రెక్కీ నిర్వహించడం, సరిహద్దు అవతల ఉన్న హ్యాండ్లర్లతో ఫొటోలు, వీడియోలను పంచుకోవడంలో ఈ ముఠా ప్రధాన పాత్ర పోషిస్తునట్లు గుర్తించారు. ఈ క్రమంలో అన్మోల్ అనే నిందితుడు తన సహచరుడు సాహిల్, పలు ప్రాంతాల్లో సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసే బాధ్యత తీసుకున్నట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడి అయ్యింది. వీటితో పాటు పోలీసుల దర్యాప్తులో మరికొన్ని కీలక విషయాలు కూడా వెలుగులోకి వచ్చాయి. ఈ మాడ్యూల్ భద్రతా స్థావరాలపై గ్రెనేడ్లతో దాడులు చేయాలని కూడా ప్రణాళికలు రచించినట్లు సమాచారం. అయితే, ఈ అరెస్టులతో పెద్ద ఉగ్రదాడిని ముందుగానే అడ్డుకున్నామని అధికారులు తెలిపారు. కాగా, సీసీటీవీ డేటా, మొబైల్ ఫోన్లలోని సమాచారాన్ని విశ్లేషిస్తూ మరిన్ని లింకులు వెలికితీయడానికి అధికారులు ప్రయత్నిస్తున్నారు.

# గృహ గణనలో ఇప్పటికే 5.72 లక్షల కుటుంబాల సెల్ఫ్ ఎన్యుమరేషన్

2027 జనగణన తొలి విడతలో భాగంగా నిర్వహిస్తున్న గృహ గణన(హూ)లో ఇప్పటివరకు 5.72 లక్షలకు పైగా కుటుంబాలు స్వీయ గణన (సెల్ఫ్ ఎన్యుమరేషన్) సౌకర్యాన్ని వినియోగించుకున్నాయి. ఈ విషయాన్ని రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా (ఆర్‌జీఐ) మృత్యుంజయ్ కుమార్ నారాయణ్ వెల్లడించారు. ఈ అంశం జనగణనతో ముడిపడిన డిజిటల్ సదుపాయాల్లో పెరుగుతున్న ప్రజా భాగస్వామ్యాన్ని అద్దం పడుతోందని ఆయన తెలిపారు. లక్షలాది కుటుంబాలు ఆన్‌లైన్‌లోనే గృహ గణన సమాచారాన్ని సమర్పించడం ద్వారా దేశ నిర్మాణం కోసం వేగవంతమైన, స్మార్ట్‌గా, సౌకర్యవంతంగా ఉండే మార్గాన్ని ఎంచుకున్నారని చెప్పారు. ఈ మేరకు శుక్రవారం ఆర్‌జీఐ ఒక ట్వీట్ చేశారు.

**స్వీయ గణన – ఐడీ జనరేషన్ – వెరిఫికేషన్**

దేశంలో తొలి విడత గృహ గణన ప్రక్రియ ఏప్రిల్ 1న 5 రాష్ట్రాలు, 3 కేంద్రపాలిత ప్రాంతాల్లో ప్రారంభమైంది. ఈ జాబితాలో గోవా, కర్ణాటక, మిజోరాం, ఒడిశా, సిక్కిం, అండమాన్ నికోబార్ దీవులు, లక్షద్వీప్, దిల్లీ (న్యూదిల్లీ మున్సిపల్ కౌన్సిల్ – చీణవీజ ప్రాంతం, దిల్లీ కంటోన్మెంట్ బోర్డు పరిధి మాత్రమే) ఉన్నాయి. ఈ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని కుటుంబాలు ఏప్రిల్ 1 నుంచి 15 వరకు స్వీయ గణన (సెల్ఫ్ ఎన్యుమరేషన్) సౌకర్యాన్ని వినియోగించుకో వచ్చు. కుటుంబాలకు స్వీయ గణన చేసుకునే అవకాశాన్ని ఇవ్వడం ఇదే తొలిసారి. ఇందుకోసం ప్రత్యేక పోర్టల్‌ను (https://se.census.gov.in/) రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా అందుబాటులోకి తెచ్చింది. దీనిలో అడిగే ప్రశ్నలకు ప్రజలు స్వయంగా సమాధానాలను నమోదు చేయొచ్చు. అన్ని ప్రశ్నలకు సమాధానాలను ఇచ్చాక, ఎస్ఈ ఐడీ (Self-Enumeration ID) జనరేట్ అవుతుంది. తదుపరిగా ఏప్రిల్ 16 నుంచి మే 15 వరకు జరగనున్న డోర్ టు డోర్ గృహ గణన సందర్భంగా వెరిఫికేషన్ కోసం తమ ఇంటికి వచ్చే ఎన్యుమరేటర్లకు ఎస్ఈ ఐడీని ప్రజలు అందిస్తారు.




**ప్రత్యేక మొబైల్ యాప్ – ప్రతీ కుటుంబానికి 33 ప్రశ్నలు**

మనదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత జరుగుతున్న 8వ జనగణన ఇది. దీన్ని రెండు దశల్లో నిర్వహించనున్నారు. తొలి దశలో ఏప్రిల్ నుంచి సెప్టెంబరు వరకు విడతలవారీగా అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో(యూటీలు) గృహ గణన జరుగుతుంది. రాష్ట్రాలు, యూటీలు తమ సౌలభ్యాన్ని బట్టి గరిష్ఠంగా 30 రోజులు కూడా ఈ ప్రక్రియను నిర్వహించుకోవచ్చు. తొలుత అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో 15 రోజుల పాటు స్వీయ గణన (సెల్ఫ్ ఎన్యుమరేషన్) కోసం ప్రజలకు అవకాశం ఇస్తారు. ఆ గడువు ముగిసిన మరుసటి రోజు నుంచే ఎన్యుమరేటర్లు ఇంటింటికి వెళ్లి వెరిఫికేషన్ మొదలుపెడతారు. ప్రతీ ఇంటికి చెందిన కుటుంబాన్ని 33 ప్రశ్నలు అడిగి సమాధానాలను నమోదు చేస్తారు. కుటుంబ పెద్ద సమాచారం, పేరు, లింగం, ఇంటి యాజమాన్యం వివరాలు, ఇంట్లోని కనీస వసతులపైనే ఈ ప్రశ్నలన్నీ ఉంటాయి. ఈ సమాచారం నమోదు కోసం ఎన్యుమరేటర్లు ప్రత్యేక మొబైల్ యాప్‌ను వినియోగిస్తారు. మొత్తం మీద ఈ ప్రక్రియ పూర్తిగా డిజిటల్‌గా జరుగుతుంది. ఇక జనగణన రెండో దశ 2027 ఫిబ్రవరిలో మొదలవు తుంది. అయితే మంచుతో కూడిన లద్ధాఖ్, జమ్మూకశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ వంటి చోట్ల 2026 సెప్టెంబరులోనే జనగణన రెండో దశ ప్రక్రియను నిర్వహిస్తారు.

**తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఎప్పుడు?**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో సెల్ఫ్ ఎన్యుమరేషన్ వేర్వేరు తేదీల్లో జరగనుంది. ఆంధ్రప్రదేశ్‌లో సెల్ఫ్ ఎన్యుమరేషన్ కాలపరిమితి ఏప్రిల్ 16 నుంచి ఏప్రిల్ 30 వరకు ఉంటుంది. ఇంటింటి సర్వే మే 1 నుంచి మే 30 వరకు జరుగుతుంది. తెలంగాణలో సెల్ఫ్ ఎన్యుమరేషన్ కాలపరిమితి ఏప్రిల్ 26 నుంచి మే 10 వరకు ఉంటుంది. ఇంటింటి సర్వే మే 11 నుంచి జూన్ 9 వరకు జరుగుతుంది. ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేసేటప్పుడు ఎలాంటి డాక్యుమెంట్లను అప్‌లోడ్ చేయాల్సిన అవసరం లేదు.

## మహిళలకు, నిరుద్యోగులకు రూ.3000 ఆర్థిక సాయం

బంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా బీజేపీ శుక్రవారం విడుదల చేసిన తన మేనిఫెస్టోలో వరాల జల్లు కురిపించింది. బీజేపీ కనుక అధికారంలోకి వస్తే చొరబాటుదారులపై కఠిన వైఖరి అవలంబిస్తామని స్పష్టం చేసింది. బంగాల్?లోని ప్రతి మహిళకు, నిరుద్యోగ యువతకు నెలకు రూ.3000 చొప్పున ఆర్థిక సాయం అందిస్తామని హామీ ఇచ్చింది. ప్రభుత్వ పగ్గాలు చేపట్టిన 45 రోజుల్లోనే రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల కోసం ఏడో వేతన సంఘం ఏర్పాటు చేస్తామని పేర్కొంది. బంగాల్ ఎన్నికల కోసం బీజేపీ శుక్రవారం సంకల్ప పత్రం (మేనిఫెస్టో) విడుదల చేసింది. ఈ సందర్భంగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బీజేపీ సంకల్ప పత్రం రైతులు, మహిళలు, యువతకు మార్గనిర్దేశం చేస్తుందని అన్నారు. బంగాల్ సంస్కృతిని చూసి గర్వపడే ప్రతి పౌరుడికి ఇది సరికొత్త ఆశలు కల్పిస్తుందన్నారు. ఈ పత్రం 'సోనార్ బంగ్లా' (బంగారు బంగాల్) సృష్టికి ఒక రోడ్ మ్యాప్ అని పేర్కొన్నారు.

**మహిళలను ఆకట్టుకునేందుకు!**

మహిళా ఓటర్లను ఆకట్టుకులనేందుకు, రాష్ట్రంలోని మహిళలకు నెలకు రూ.3వేలు చొప్పున నగదు బదిలీ చేస్తామని తమ బీజేపీ మేనిఫెస్టోలో హామీ ఇచ్చారు. అలాగే పోలీస్ ఫోర్స్‌తో సహా అన్ని ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని పేర్కొన్నారు.

**మమతపై విమర్శల జల్లు**

మరోవైపు అధికారంలో ఉన్న మమత బెనర్జీ ప్రభుత్వంపై అమిత్? షా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గత 15 ఏళ్ల తృణమూల్? కాంగ్రెస్? పాలన ప్రజలకు ఒక పీడకలగా మారిందని విమర్శించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయని ఆరోపించారు. "ప్రజలు ఎంతో ఆశతో మమతా దీదీకి అధికారం ఇచ్చారు. కానీ ఈ రోజు వారే మార్పు కోరుకుంటున్నారు" అని అన్నారు.

## రాజ్యసభ సభ్యునిగా ప్రమాణ స్వీకారం చేసిన నీతీశ్ కుమార్

బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్ రాజ్యసభ సభ్యునిగా ప్రమాణ స్వీకారం చేశారు. పార్లమెంటు భవనంలో రాజ్యసభ ఛైర్మెన్ సీపీ రాధాకృష్ణన్ ఆయన చేత ప్రమాణ స్వీకారం చేయించారు. నీతీశ్ హిందీలో ప్రమాణం చేయగా ఈ కార్యక్రమానికి కేంద్రమంత్రులు జేపీ నడ్డా, నిర్మలా సీతారామన్, అర్జున్ రామ్ మేఘవాల్‌తో పాటు జేడీయూ వర్కింగ్ ప్రెసిడెంట్ సంజయ్ కుమార్ ఝా, కాంగ్రెస్ నేత జైరాం రమేష్ సహా తదితరులు హాజరయ్యారు. నీతీష్ కుమార్ రాజ్యసభకు ఎన్నుకోవడంతో బిహార్‌లో దాదాపు రెండు దశాబ్దాల పాటు సాగిన ఆయన ప్రస్థానం ముగిసినట్లే అని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో ఏప్రిల్ 14న చీ.ఐ.ూ కూటమి బిహార్‌కు కొత్త సీఎంను ఎన్నుకోనుంది. ఈ మేరకు ప్రస్తుతం ఉపముఖ్యమంత్రిగా ఉన్న సామ్రాట్ చౌదరిని సీఎం పదవి వరించే అవకాశం ఉందని రాజకీయ వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది.

## ఇంధన భద్రతపై గల్ఫ్ దేశాలతో చర్చలు

ఇంటర్నెట్ డెస్క్: లెబనాన్‌లో ఇజ్రాయెల్ కొనసాగిస్తోన్న దాడులపై భారత విదేశాంగ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జయస్వాల్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ దాడుల్లో అనేక మంది ప్రజలు ప్రాణాలు కల్పోవడం బాధాకరమన్నారు. పశ్చిమాసియాలోని పరిణామాలను నిశితంగా పరిశీలిస్తున్నామని.. లెబనాన్‌లోని భారత పౌరుల భద్రతపై ఎప్పటికప్పుడు అక్కడి భారత రాయబార కార్యాలయంతో సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిపారు. దేశ ఇంధన భద్రతను బలోపేతం చేసేందుకు కేంద్ర మంత్రులు గల్ఫ్ దేశాల్లో పర్యటిస్తున్నారని రణ్‌ధీర్ జయస్వాల్ వెల్లడించారు. ఈ మేరకు ఖతార్‌తో ఒప్పందం చేసుకొనేందుకు చర్చలు కొనసాగుతున్నాయన్నారు. అదే సమయంలో పొరుగు దేశాల ఇంధన అవసరాలనూ తీర్చడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. రెండు వారాల క్రితం భారత్.. శ్రీలంకకు 38 మెట్రిక్ టన్నుల పెట్రోలియం ఉత్పత్తులను సరఫరా చేసినట్లు వెల్లడించారు. ప్రస్తుత ఉద్రిక్తతల నేపథ్యంలో అంతర్జాతీయ సముద్ర జలాల్లో చిక్కుకుపోయిన భారత నావికులను సురక్షితంగా స్వదేశానికి తీసుకురావడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. దేశంలో ఎల్‌పీజీ, పెట్రోల్ ఇతర ఇంధన నిల్వలకు ఎటువంటి కొరతా లేదని పెట్రోలియం, సహజ వాయువుల మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ సుజాత శర్మ పేర్కొన్నారు. పెట్రోల్ బంకులలో తగినంత నిల్వలు ఉన్నాయని.. ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. గృహ వినియోగ ఎల్‌పీజీ సిలిండర్ల సరఫరా సాధారణంగానే ఉందన్నారు.



## శాంతి చర్చలవేళ పాకిస్థాన్‌లో హైఅలర్ట్.. ఇస్లామాబాద్‌లో రెడ్ జోన్‌కు మూత..!

అమెరికా–ఇరాన్ దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరినా.. పశ్చిమాసియా లో ఉద్రిక్తతలు మాత్రం ముగిసిపోలేదు. కాల్పులు విరమణ ఒప్పందం కుదిరిన తర్వాత కూడా ఇజ్రాయెల్ లెబనాన్‌పై దాడులు చేయడం, అందుకు ప్రతిగా ఇరాన్ హర్మూజ్ జలసంధి ని





మళ్లీ మూసివేయడం లాంటి పరిణామాలు ఉద్రిక్తతలను పెంచాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఇప్పుడు శాంతి చర్చలకు పాకిస్థాన్ ఆతిథ్యం ఇస్తోంది. ఏప్రిల్ 11న రాజధాని ఇస్లామాబాద్‌లో చర్చలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో పాకిస్థాన్ హై అలర్ట్‌లోకి వెళ్లిపోయింది. ప్రభుత్వ భవనాలు, కీలక రహదారి మార్గాల వద్ద భద్రతా బలగాలు పహారా కాస్తున్నాయి. రాజధానిలోని రెడ్‌జోన్ చుట్టూ కట్టుదిట్టమైన భద్రత కొనసాగుతోంది. అక్కడ పరిమిత సంఖ్యలోనే జనసంచారం కనిపిస్తోంది. అంటే ఒక రకంగా రెడ్‌జోన్‌ను పూర్తిగా సీల్ చేశారు. అంటే మూతవేశారు. ఇస్లామాబాద్‌లో ఉన్న పార్లమెంట్, కీలక ప్రభుత్వ కార్యాలయాలు, లగ్జరీ హోటళ్లు, ఎంబసీలు, విదేశీ సంస్థల కార్యాలయాలు ఉన్న ప్రాంతాన్ని రెడ్‌జోన్‌గా పిలుస్తారు. శాంతి చర్చల నేపథ్యంలో ఇప్పుడు ఇస్లామాబాద్‌లో సెలవు ప్రకటించారు. దుకాణ సముదాయాలు కూడా మూతపడ్డాయి. తమ మధ్యవర్తిత్వంతోనే అమెరికా–ఇరాన్ దేశాల మధ్య రెండు వారాలపాటు కాల్పుల విరమణ ఒప్పందం జరిగిందని పాకిస్థాన్ చెప్పింది. ఇప్పుడు ఆ రెండు దేశాల మధ్య శాంతి చర్చలకు ఆతిథ్యం ఇస్తోంది. ఉపాధ్యక్షుడు జేడీవాన్స్ నేతృత్వంలోని బృందం అమెరికా తరపున చర్చల్లో పాల్గొననున్నట్లు తెలుస్తున్నది. ఇక ఇరాన్ వైపు నుంచి విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చీ, పార్లమెంట్ స్పీకర్ ఘాలిబాఫ్ పాకిస్థాన్ బయలుదేరారంటూ అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. అయితే ఈ వార్తలను ఇరాన్ ఖండించింది. ఆ ఇద్దరూ తమ రాజధాని టెహ్రాన్‌లోనే ఉన్నారని తెలిపింది.

# పూలే ఆశయ సాధనే లక్ష్యం:

**- జడ్పీటీసీ మారెడ్డి లతా రెడ్డి**






**పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 11**

సమాజంలో అణగారిన వర్గాల ఆశాజ్యోతి, గొప్ప సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను పులివెందుల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పులివెందుల జడ్పీటీసీ మారెడ్డి లతా రెడ్డి మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మారెడ్డి లతా రెడ్డి మాట్లాడుతూలి .. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి, దళిత బహుజనుల హక్కుల కోసం, మహిళా విద్యాభివృద్ధి కోసం పూలే చేసిన విశేష కృషిని, ఆయన చేసిన పోరాటాలను కొనియాడారు. కుల వివక్ష లేని సమానత్వ సమాజ స్థాపన కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు పూలే అని కీర్తించారు. ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని, బడుగు బలహీన వర్గాల ఆశయ సాధనకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ఆమె స్పష్టం చేశారు. పూలే ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని రాబోయే రోజుల్లో పేద ప్రజల సంక్షేమానికి మరింత కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి శ్రేణులు నాయకులు కార్యకర్తలు మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# రాయలసీమ కు అసలైన ద్రోహి చంద్రబాబు

**- రామగోపాల్ రెడ్డికి మతి భ్రమించి మాట్లాడటం సరికాదు**

**- జగన్ మోహన్ రెడ్డి ని విమర్శించే స్థాయి మీకు లేదు**

**- వైయస్సార్, జగన్ మోహన్ రెడ్డి వలనే సీమ సస్యశ్యామలం**




**పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 11:**

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై టీడీపీ ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్రంగా మండిపడ్డారు.శనివారం క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వైసిపి శ్రేణులు అంబకపల్లి నారాయణస్వామి ఓ తూరు రసూల్, పులివెందుల పట్టణ వైసిపి అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు పార్లపల్లి కిషోర్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ హాఫీజ్, చంద్రమౌళి వైసిపి నాయకులుమాట్లాడుతూ రామగోపాల్ రెడ్డి మతిభ్రమించి మాట్లాడుతున్నారని,జగన్‌ను విమర్శించే స్థాయి ఎమ్మెల్సీకి లేదని లేదని ధ్వజమెత్తారు.1978 నుండి రాయలసీమ ప్రయోజనాల కోసం,సాగునీటి కోసం పోరాడిన ఏకైక కుటుంబం వైఎస్ కుటుంబమని నేతలు గుర్తు చేశారు.దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి,వైఎస్ వివేకానంద రెడ్డి,ప్రస్తుత ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ఈ ప్రాంతం కోసం పాదయాత్రలు చేసి ఇక్కడి కష్టాలను ప్రత్యక్షంగా చూశారని తెలిపారు.రాయలసీమను సస్యశ్యామలం చేసే హెచ్ఎన్ఎస్ఎస్, జిఎన్ఎస్ఎస్ ,ఎస్ఆర్బిసి, వెలిగొండ వంటి కీలక ప్రాజెక్టులన్నీ వైఎస్సార్ పాలనలోనే పురుడు పోసుకున్నాయని వారు స్పష్టం చేశారు.పోతిరెడ్డిపాడు సామర్థ్యాన్ని పెంచి సీమకు నీరు తెచ్చిన ఘనత రాజశేఖర్ రెడ్డి దేనని గుర్తు చేశారు. రాయలసీమను రతనాల సీమగా మార్చే భగీరథ ప్రయత్నం రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును తుంగలో తొక్కి చంద్రబాబు నాయుడు సీమ ద్రోహిగా చరిత్రలో నిలిచిపోయారని నేతలు విమర్శించారు.చంద్రబాబు సొంత నియోజకవర్గమైన కుప్పానికి కూడా నీరు అందించిన ఘనత వైఎస్సార్ కుటుంబానిదేనని వారు ఎద్దేవా చేశారు. గతంలో నిర్లక్ష్యానికి గురైన సిబిఆర్ రిజర్వాయర్ విషయంలో జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుందని నేతలు వివరించారు.గతంలో సిబిఆర్ సామర్థ్యం తక్కువగా ఉండేదని కానీ సీఎం జగన్ అధికారంలోకి వచ్చాక ఆర్ఆర్ ప్యాకేజీ కింద నిధులు విడుదల చేసి 20 టీఎంసీల నీటిని నిల్వ చేసే స్థాయికి రిజర్వాయర్ సామర్థ్యాన్ని పెంచారన్నారు. జగన్ మోహన్ రెడ్డి గురించి మాట్లాడేటప్పుడు రామగోపాల్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకోవాలని,లేనిపక్షంలో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హితవు పలికారు.అసలైన రాయలసీమ ద్రోహి చంద్రబాబు అని ఆయనను వెనకేసుకొస్తున్న ఎమ్మెల్సీకి మాట్లాడే అర్హత లేదని పులివెందుల వైసీపీ నేతలు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కనక, ఈశ్వరయ్య, వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# అన్నా చెల్లెలి అనుబంధానికి అర్థం తెలియని షర్మిల

**- జగనన్న లాంటి అన్న నీకు దొరకడం పూర్వజన్మ సుకృతం**



**పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 11**

అన్నా చెల్లెలి అనుబంధానికి అర్థం తెలియని షర్మిల కళంకం తెస్తుందని జగన్మోహన్ రెడ్డి లాంటి అన్న దొరకడం షర్మిల చేసుకున్న పూర్వజన్మ సుకృతమని, పులివెందుల మాజీ కౌన్సిలర్స్ లక్ష్మీ భార్గవి, లక్ష్మీ ప్రసన్న కాంతమ్మ, వైసిపి మహిళలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం పత్రిక ముఖంగా వారు మాట్లాడుతూ జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి పై నీలాంటి వారంతా ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసినా , అక్రమ కేసులు పెట్టిన,కుట్రలు ఛేదించుకొని,అన్నింటిని తట్టుకొని జిల్లా ప్రజలకు, జిల్లా రైతులకు ఒక ధైర్యం, ఒక భరోసా, ఒక బలం అని జిల్లా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి నినువ్వు కొంగు పట్టుకొని జిల్లా అంత తిరిగి ఆయన పై బురద చల్లే ప్రయత్నం చేసిన, ఆయన ప్రతిష్ట దిగజార్చాలనే ప్రయత్నం చేసిన ప్రజలు ఎంపీ గా పదవి కల్పించి ఆదర అభిమానులతో ఆదరిస్తున్నారన్నారు.నిన్న ఖాజీపేటలో పట్టపగలే ముక్కుపచ్చలారని ఆడపిల్లను దారుణంగా గొంతు కోసి హత్య చేశారు,ఆంధ్ర రాష్ట్రం లో ఆడబిడ్డలకు రక్షణ లేకుండా పోయింది.కూటమి ప్రభుత్వ పెద్దలు భాదితులకు అండగా కాకుండా నేరస్తులకు అండగా నిలవడం బాధాకరం,షర్మిల ఆడబిడ్డలకు జరుగుతున్న అన్యాయంపై ఒక్క మాట మాట్లాడటం లేదు, షర్మిల కేవలం స్వార్థం కోసం ఆస్తి కోసమే జగన్ పై ఆరోపణలు చేస్తున్నారు.జగన్ అన్న మావిగన్ ఆలోచనను అయిదున్నర కోట్ల మంది ప్రజలు హర్షిస్తుంటే షర్మిల జోక్ అని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు.జగన్ చెల్లివి , దివంగత నేత వైయస్సార్ కుమార్తెవ్ కాబట్టే నీకు గౌరవం ఇస్తున్నాం, ఇకమీదట జగన్ మోహన్ రెడ్డి మీద అవినాష్ రెడ్డి మీద అనవసర ఆరోపణలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.వైయస్సార్ పేరును ఫైర్ లో చేర్చిన కాంగ్రెస్ పార్టీ లో ఉంటూ వైయస్సార్ ను విమర్శించే కూటమి పార్టీ కి మద్దతు ఇవ్వడం నీ నీచ రాజకీయాలకు పరాకాష్ట అని హితువు పలికారు.ఈకార్యక్రమం వైసిపి మహిళా నేతలు ఇమాంభీ, సలీమా తదితరులు పాల్గొన్నారు.

# హత్యాయత్నం కేసులో ముగ్గురు నిందితులు అరెస్ట్

**- శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదు**

**- డి.ఎస్.పి మురళి నాయక్ అర్బన్ సీఐ శ్రీరాం**



**పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 11:**

పులివెందుల పట్టణంలోని పడగొట్టిన పాత బస్టాండ్ సమీపంలో ఈ నెల 8వ తారీకు కలకలం రేపిన హత్యాయత్నం కేసును పోలీసులు వేగవంతంగా చేదించి ముగ్గురు నిందితులను అరెస్టు చేయడం జరిగిందని పులివెందుల డిఎస్పి మురళి నాయక్ పేర్కొన్నారు. వివరాలకు వెళితేపాత కక్షల నేపథ్యంలో జరిగిన ఈ దాడిలో ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి వారి వద్ద నుంచి దాడికి ఉపయోగించిన కర్రలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగాశనివారం పులివెందుల అర్బన్ పోలీస్ స్టేషన్లో పత్రికా విలేకరుల సమావేశంలో కేసు వివరాలను డిఎస్పి మురళి నాయక్, అర్బన్ సీఐ శ్రీరాం ఎస్సైలు పత్రికా ముఖంగా తెలియజేస్తూ ఇస్లాంపురంకు చెందిన ఇత్తల జగదీష్, భాకరాపురానికి చెందిన అల్లపాటి తిరుపాలు మధ్య రెండేళ్ల క్రితం అరటికాయల వ్యాపార హమాలీ అసోసియేషన్ ఏర్పాటు విషయంలో గొడవలు జరిగాయని అప్పట్లో పోలీసులు,పెద్దల సమక్షంలో రాజీ కుదిరినప్పటికీ, తిరుపాలు మనసులో కక్ష పెంచుకున్నాడని,ఈ నెల 8వ తేదీ రాత్రి 9:15 గంటల సమయంలో పట్టణంలోని ఒక బార్ వద్దజగదీష్,తిరుపాలు మధ్య మళ్ళీ మాట మాట పెరిగి రాత్రి 11 గంటల సమయంలో జగదీష్ పాత బస్టాండ్ వద్దకు రాగానే తిరుపాలు తన అనుచరులతో కలిసి జగదీష్‌పై విచక్షణారహితంగా దాడికి పాల్పడ్డారన్నారు.ఈ దాడిలో జగదీష్‌కు తీవ్ర గాయాలవ్వగా, పోలీసులు బాధితుడిని కడప రిమ్స్‌కు తరలించి,సెక్షన్ 307 (హత్యాయత్నం) కింద కేసు నమోదు చేశారన్నారు.జిల్లా ఎస్పీ సెల్కే నచ్చికేత్ ఐపిఎస్ ఆదేశాల మేరకు, డీఎస్పీ మురళి పర్యవేక్షణలో సీఐ శ్రీరామ్,ఎస్సైలు మధుసూదన్ రెడ్డి,తిమోతి బృందం దర్యాప్తు చేపట్టింది. శనివారం ఉదయం పోలీసులకు అందిన సమాచారం మేరకు పాత కరెంటు ఆఫీస్ సమీపంలో మాటు వేసి ముగ్గురు నిందితులు అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. అల్లపాటి తిరుపాలు (34) గతంలో ఇతనిపై 7 జూదం కేసులు,అరిగెల విక్రమ్ ఇతను రౌడీషీటర్ గతంలో మహమ్మద్ రఫీ హత్య కేసులో కూడా నిందితుడు.కడిక శ్రీనివాసులు , ఇతనిపై కూడా రౌడీషీట్ , ఉండటమే కాకుండా పలు క్రిమినల్ కేసులు ఉన్నాయి.?ఈ కేసులో నిందితుడైన రౌడీషీటర్ చిన్నా పెనుగొండ తరుణ్ ప్రస్తుతం పరారీలో ఉన్నాడు.ఇతని కోసం పోలీసులు గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.ఇప్పటికే సబ్ డివిజన్ పరిధిలోని 478 మంది రౌడీషీటర్లు, అనుమానితులపై నిఘా ఉంచినట్లు పోలీసులు ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు మధుసూదన్ రెడ్డి ,తిమోతి ,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# మైనర్ బాలికను కాపాడిన రాజఫౌండేషన్ ప్రతినిధులు



**ప్రొద్దుటూరు కదిలించే వార్త ఏప్రిల్ 11**

నంద్యాల జిల్లా, సంజమల మండలం, నొస్సం గ్రామానికి చెందిన బాలిక బాల్య వివాహం నుండి తప్పించుకుని రాజఫౌండేషన్ ను ఆశ్రయించిన బాలికను కాపాడి ఆశ్రయం కల్పించి , ప్రొద్దుటూరు రూరల్ పోలీసు అధికారులు సమక్షంలో ఆ బాలిక తల్లితండ్రులకు కౌన్సిలింగ్ ఇప్పించి బాలికను రూరల్ స్టేషన్ ఎస్ ఐ రాజు సమక్షంలో తల్లితండ్రులకు అప్పజెప్పడం జరిగినది , ఈ సందర్భంగా రాజఫౌండేషన్ సీ ఈ ఓ భూపాని కవిత మరియు బీజేపీ మీడియా వింగ్ కడప జిల్లా కన్వీనర్ దొండ్లవాగు భవ్య మాట్లాడుతూ ఆ బాలికను 8,9,10 తరగతి వరకు ఉచితంగా రాజఫౌండేషన్ కు చెందిన పూజ ఇంటర్నేషనల్ స్కూల్ లో చదివిస్తాం అని అలానే ఆ పాప టెన్త్ క్లాస్ అయ్యే వరకు పూర్తి సంరక్షణ రాజఫౌండేషన్ తీసుకుంటుంది అని హామీ ఇవ్వడం జరిగినది.

## నిడివెల్ల ఆంజనేయ స్వామికి విశేష పూజలు



సింహాద్రిపురం కదిలించే వార్త ఏప్రిల్ 11 సింహాద్రిపురం మండలం నిడివెల్ల గ్రామంలో కొలువై ఉన్న ఆంజనేయ స్వామి ఆలయంలో చైత్ర మాసం బహుళ పక్షం నవమి శనివారం సందర్భంగా ఆలయ అర్చకులు మధుసూదన్ శర్మ స్వామి వారికి విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయాస్తమాన స్వామి మూల విరాట్ ను జలంతో అభిషేకించారు. అనంతరం పంచామృతాభిషేకం, అష్టోత్రనామావళి, కుంకుమార్చన, ఆకు పూజ, కుంకుమార్చన పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో ఉదయం సాయంకాలం పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారికి మొక్కులు చెల్లించి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్వహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు .ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

## తొండూరు గ్రామంలో జన గణనపై శిక్షణ కార్యక్రమం



తొండూరు కదిలించే వార్త ఏప్రిల్ 11 :

తొండూరు గ్రామాంలో శనివారం జనగణనపై ఎన్యూమరేటర్లు,సూపర్వైజర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్లు మహేంద్ర నాథ్ రెడ్డి అమర్నాథ్ రెడ్డి,డిప్యూటీ తహసిల్దార్ రామకృష్ణారెడ్డిలు వారిని ఫీల్డ్ కు తీసుకువెళ్లి జన గణనపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు జనగణన పక్కాగా నిర్వహించాలని,ఎటువంటి లోటుపాట్లు లేకుండా ప్రజల నుంచి సమాచారం సేకరించాలన్నారు. కార్యక్రమంలో సహాయ గణాంక అధికారి రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## రాయలసీమకు జగన్ చేసిన మేలేంటి?చర్చకు సిద్ధమా

**- వైసీపీకి ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి సవాల్**



**పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 11:**

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్ మోహన్ రెడ్డి రాయలసీమకు చేసిన అభివృద్ధిపై టీడీపీ శాసనమండలి సభ్యుడు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయలసీమ ప్రయోజనాల విషయంలో జగన్ సీమ ద్రోహిగా వ్యవహరించారని ఆయన విమర్శించారు.చంద్రబాబు నాయుడు కంటే జగన్ మోహన్ రెడ్డి రాయలసీమకు ఎక్కువ మేలు చేశారని నిరూపిస్తే తాను తన పదవికి రాజీనామా చేయడానికి సిద్ధమని భూమిరెడ్డి సవాల్ విసిరారు. వైసీపీ నాయకులు తప్పుడు ప్రచారాలతో గ్రామాల్లోకి వస్తే, వారిని నిలదీసి తరిమికొట్టాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. రాయలసీమ ఎత్తిపోతల పథకం విషయంలో జగన్ సర్కార్ అనుసరించిన తీరును ఆయన తప్పుబట్టారు. రాయలసీమ ఎత్తిపోతల పథకానికి గ్రీన్ ట్రిబ్యునల్ స్టే ఇస్తే,దానిని ఎత్తివేయించడంలో జగన్ ఎందుకు విఫలమయ్యారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.సొంత బాబాయ్ హత్య కేసు నిందితుల బెయిల్ కోసం, అక్రమాస్తుల కేసుల వాదనల కోసం,టీడీపీ నేతలపై కక్ష సాధింపు చర్యల కోసం లాయర్లకు కోట్లాది రూపాయలు ఖర్చు చేసిన జగన్ రాయలసీమ ప్రాజెక్టుల కోసం ఎంత ఖర్చు చేశారని నిలదీశారు. రాయలసీమ అభివృద్ధిపై సీమలో ఎక్కడైనా ఏ వేదిక పైనైనా చర్చకు తాను సిద్ధమని భూమిరెడ్డి ప్రకటించారు. ప్రశ్నించాల్సింది చంద్రబాబు నాయుడు ని కాదు సీమ ప్రాజెక్టులను గాలికొదిలేసి ద్రోహం చేసిన జగన్ మోహన్ రెడ్డిని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.జగన్ పాలనలో సీమకు జరిగిన అన్యాయాన్ని, జగన్ కేవలం తన స్వార్థం కోసమే అధికారాన్ని వాడుకున్నారని, రాయలసీమ ప్రజల ఆకాంక్షలను తుంగలో తొక్కారని మండిపడ్డారు.

## వేసవి ఉష్ణోగ్రత పెరగనుంది- జర జాగ్రత్త

**- మండల వ్యవసాయ అధికారి జిపి ఓబులేసు**



వేముల కదిలించే వార్త ఏప్రిల్ 11:

పెరుగుతున్న ఉష్ణోగ్రతలు వడదెబ్బకు దారితీసే అవకాశం ఉన్నందున, ప్రజలు, ముఖ్యంగా వృద్ధులు, పిల్లలు గరిష్ట జాగ్రత్తలు తీసుకోవాలనిఏప్రిల్ 19 నుండి మే 31 వరకు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఎవరూ బయటకు రావద్దని, ప్రత్యేకంగా బహిరంగ ప్రదేశాలకు వెళ్లకూడదు అని మండల వ్యవసాయ అధికారి ఓబులేసు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన పత్రిక ముఖంగా తెలియజేస్తూ ఉష్ణోగ్రత 45లీజ నుండి 55లీజ వరకు పెరగవచ్చని వాతావరణ శాఖ తెలిపింది. ఈ సమయంలో భూమి మీద నేరుగా 70% అతినీలలోహిత సూర్య కిరణాలు ప్రసరిస్తాయి. ఎవరికైనా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది లేదా అకస్మాత్తుగా అస్వస్థత కలిగితే వెంటనే డాక్టర్‌ను సంప్రదించండి. గాలి సరిగా వచ్చేలా గదుల తలుపులు తెరిచి ఉంచండి. మొబైల్ వినియోగాన్ని తగ్గించండి, అధిక వేడి కారణంగా మొబైల్ పేలే ప్రమాదం ఉంది. జాగ్రత్తగా ఉండాలని మరియు ఈ సమాచారాన్ని ఇతరులకు కూడా తెలియజేయండి అని ముందస్తు హెచ్చరికగా తెలియజేస్తూ, ప్రజలుపెరుగు, మజ్జిగ, నిమ్మ పండు రసం వంటి చల్లని పానీయాలను ఎక్కువగా తీసుకోవడం వలన ఆరోగ్యానికి చల్లదనం ఏర్పడుతుందని పలు సూచనలు సలహాలు అందించారు.

## మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఘన నివాళులు




కడప ఏప్రిల్ 11 కదిలించే వార్తసామాజిక సమానత్వానికి, శ్రమజీవుల హక్కులకు జీవితాంతం పోరాడిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి జయవర్ధన్, అఖిల భారత విద్యార్థి బ్లాక్ రాష్ట్ర అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ లు కొనియాడారు. మహాత్మా జ్యోతిబాపూలే 200 వ జయంతి సందర్భంగా కడప నగరంలోని ఓంశాంతి నగర్, రోడ్ నెంబర్ 8 లోని ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ కార్యాలయంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జయవర్ధన్, రాజేంద్రప్రసాద్ లు మాట్లాడుతూ సమాజంలో ఉన్న అసమానతలను నిర్మూలించడానికి, విద్యా హక్కుల కోసం పూలే చేసిన కృషి చిరస్మరణీయమని నాయకులు తెలిపారు.వారి ఆలోచనలు నేటి తరానికి మార్గదర్శకమని, సమానత్వం, సామాజిక న్యాయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అఖిల్, చింటూ, ప్రణయ్ కార్యకర్తలు మరియు స్థానికులు పాల్గొన్నారు.

# చట్టాన్ని అతిక్రమించే వారిపై కఠిన చర్యలు

- శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదు
- హత్యాయత్నం కేసు సీన్ రీ-కన్‌స్ట్రక్షన్





**పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 11:**
పులివెందుల పట్టణంలో సంచలనం సృష్టించిన ఇత్తల జగదీష్ హత్యాయత్నం కేసులో పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు.శనివారం పులివెందుల పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద అర్బన్ సీఐ శ్రీరామ్ ఆధ్వర్యంలో నిందితులతో 'సీన్ రీ-కన్‌స్ట్రక్షన్' నిర్వహించారు. ఈ నెల 8వ తేదీన ఇస్లాం పురానికి చెందిన జగదీష్‌పై పాత బస్టాండ్ సమీపంలో హత్యాయత్నం జరిగిన విషయం తెలిసిందే.ఈ కేసులో నిందితులుగా ఉన్న ఆలపాటి తిరుపాలు,అరిగెల విక్రమ్, కటిక శ్రీనివాసులును నేడు పోలీసులు ఘటన స్థలానికి తీసుకెళ్లారు.?దర్యాప్తులో భాగంగా దాడి ఎలా జరిగింది? ఎవరెవరు ఏ పాత్ర పోషించారు అనే అంశాలను నిందితులు పోలీసులకు వివరించారు.నిందితులు చెప్పిన వివరాలను దాడి జరిగిన తీరును పోలీసులు క్షుణ్ణంగా రికార్డు చేశారు. నిందితులను పోలీసులు తీసుకురావడంతో స్థానికులు పెద్ద సంఖ్యలో గుమిగూడి ఆసక్తిగా గమనించారు. ఈ సందర్భంగా సీఐ శ్రీరామ్ మాట్లాడుతూ పట్టణంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు.చట్టాన్ని అతిక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు కృషి చేద్దాం

- ఆయన అడుగుజాడల్లో మనమందరం పయనిద్దాం
- పులివెందుల పురపాలక మాజీ మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి



**పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 11**
పులివెందుల పట్టణ పరిధిలోని పాత ఎమ్మెల్యే ఆఫీస్ కార్యాలయంలో శనివారం మహాత్మ జ్యోతిరావు పూలే 200వ జయంతి సందర్భంగా వైయస్ మనోహర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, పులివెందుల పట్టణ అధ్యక్షుడు హల్ గంగాధర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్, వైసిపి నాయకుల ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.

**ఈ సందర్భంగా వైయస్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ**

మహాత్మ జ్యోతి రావు పూలే కుల వివక్షతపై ఎన్నో పోరాటాలు చేసి బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం అనేక పోరాటాలు చేసి ప్రతి మహిళకు ఉన్నతమైన చదువులు చదవాలనే లక్ష్యంతో ఆ మహోన్నత వ్యక్తి అనేక పోరాటాలు చేయడం జరిగిందని చెప్పారు. ఆయన పోరాటాల ఫలితంగానే బడుగు బలహీన వర్గాలకు వారి వారి హక్కులు రావడం జరిగిందని అన్నారు. అదేవిధంగా ఈ దేశంలో కుల వివక్షతను రూపుమాపడం జరిగిందని, మహిళలకు విద్యాపరంగా అనేక అవకాశాలు కూడా రావడం జరిగిందని అన్నారు. ఆనాడు దివంగత రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి మహాత్మ జ్యోతిరావు పూలే ను ఆదర్శంగా తీసుకొని ఆయన ఐదేళ్ల పరిపాలన చేయడం జరిగిందని, బీసీలకు పెద్దపీట వేస్తూ గతంలో ఎన్నడూ లేని విధంగా, గత ప్రభుత్వాలలో బీసీలకు కులవృత్తుల కే పరిమితం చేయడం జరిగిందని, దివంగత మాజీ రాష్ట్ర ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వచ్చిన తర్వాత ప్రతి బీసీ వర్గాల్లో కూడా ఉన్నత చదువులు చదువుకోవాలనే ఆలోచనతో అనేక అవకాశాలు కల్పించడం జరిగిందని చెప్పారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో బీసీలు వెనుకబడిన తరగతుల కులాల వారు కాదని బి.సి.లు అంటే బ్యాక్ బోన్ క్లాస్ అని చెప్పి జగన్మోహన్ రెడ్డి అని అన్నారు.లి ఈ కార్యక్రమంలో అంబకపల్లి నారాయణస్వామి, మాజీ కో ఆప్షన్ చంద్రమౌళి, ఈశ్వరయ్య, సోపాల వీర, చంద్రమౌళి, కనక, ఆది, శ్రీరాములు, సంపత్, రవి, రాజశేఖర్ ఇతర వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 15 వ ఆర్థిక సంఘం నిధుల టెండర్లను ఎందుకు రద్దు చేశారు.

- మాజీ మేయర్ పాక సురేష్ కుమార్




**కడప ఏప్రిల్ 11 కదిలించే వార్త**
15వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టేందుకు రూపొందించిన ప్రతిపాదనలకు మార్చిలో టెండర్లు పిలిచిన తరుణంలో ఆ టెండర్లను ఎందుకు రద్దు చేశారో నగరపాలక కమిషనర్ సమాధానం చెప్పాలని మాజీ మేయర్ పాకా సురేష్ కుమార్ డిమాండ్ చేశారు. శనివారం కడప నగరంలోని వైసీపీ కార్యాలయంలో మాజీ డిప్యూటీ మేయర్ నిత్యానందరెడ్డి, మాజీ కార్పొరేటర్లు బాల స్వామిరెడ్డి, కె. బాబు, ఆర్. చెన్నయ్యలతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల 15వ ఆర్థిక సంఘం నిధులు 4వ క్వార్టర్ రూ.5కోట్లు విడుదలయ్యాయన్నారు. ఆ నిధులను వినియోగించుకునేందుకు తమ పాలకవర్గం అత్యవసరమైన 31 పనులను గుర్తించి అంచనాలు రూపొందించడం జరిగిందన్నారు. ఇందులో మేజర్ డ్రైన్లు, రోడ్లు, కాలువలు, కల్వర్టులు ఉన్నాయన్నారు. అధికారులు వాటిని పరిశీలించారని, టెక్నికల్ కమిటీ, ఎస్ఈ, సోషల్ వెల్ఫేర్, డీఆర్‌డీఏ అధికారులు అనుమతులు ఇచ్చారని, ఫిబ్రవరి 10వ తేది జరిగిన కార్పొరేషన్ జనరల్ బాడీలో చర్చించి ఏక వాక్య తీర్మాణంతో ఆమోదించి, సీడీఎంఏకు పంగా వారు కూడా ఆమోదించారన్నారు. ఈ మేరకు మార్చి 17వ తేది ఆ పనులకు టెండర్లు పిలిచారని, ఏప్రిల్ 6 వరకూ టెండర్లలో పాల్గొనేందుకు గడువు విధించారన్నారు. అయితే ఉన్నట్టుండి గడువు పూర్తి కాకమునుపే పరిపాలనా కారణాలు చూపి ఏప్రిల్ 4వ తేది ఆ టెండర్లను రద్దు చేయడం దారుణమన్నారు. ఈ పనులు రద్దు చేసినట్లు అన్ని పత్రికల్లో కథనాలు కూడా వచ్చాయన్నారు. ఎవరి ఒత్తిడితో ఆ పనులను రద్దు చేశారో కమిషనర్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. 20వ తేదిలోపు వాటిని మళ్లీ ఆన్‌లైన్‌లో పెట్టకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని, కార్పొరేషన్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. అవసరమైతే న్యాయస్థానాన్ని ఆశ్రయించి సంబంధిత అధికారులను బోనులో నిలబెడతామని హెచ్చరించారు. కొందరు ఆధికారులు ద్వంద్వ వైఖరి అలంభిస్తున్నారని, రాబోయే రోజుల్లో వారు మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. వీటన్నింటికీ కమిషనరే బాధ్యత వహించాలని తెలిపారు. ఈ సమావేశంలో వైఎస్సార్‌సీపీ నాయకులు శ్రీరంజన్‌రెడ్డి, పవర్ అల్తాఫ్, సుబ్బరాయుడు, రెడ్డి ప్రసాద్, మునిశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

# సామాజిక విప్లవ జ్యోతి... జ్యోతిరావు పూలే..


- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు విజయ జ్యోతి.



**కడప ఏప్రిల్ 11 కదిలించే వార్త**
సామాజిక విప్లవ జ్యోతి జ్యోతిరావు పూలే జయంతిని శనివారం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు విజయ జ్యోతి పూలే పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరంనాయకులు, కార్యకర్తలతో విజయ జ్యోతి మాట్లాడుతూ నాటి సమాజ కట్టుబాట్లకు తగినట్లుగా 13 ఏళ్లకే పూలేకు 9 ఏళ్ల సావిత్రిబాయి తో పెళ్లయింది అన్నారు. పూలు సాగు చేసి అమ్మే వ్యాపారం చేస్తున్నందున వారి ఇంటి పేరు పూలేగా స్థిరపడిందన్నారు. ఓసారి స్నేహితుడు ఇంట పెళ్ళికి వెళ్ళినప్పుడు కులం పేరుతో జరిగిన అవమానం జ్యోతిరావు జీవితాన్ని మలుపు తిప్పిందన్నారు. సంఘసంస్కర్తను, రచయితను చేసిందన్నారు. కుల వివక్షకు వ్యతిరేకంగా దళితుల హక్కుల కోసం, స్త్రీ విద్యను ప్రోత్సహిస్తూ పోరాడారాయన.అణగారిన వర్గాల అభ్యున్నతికి సత్యశోధక్ సమాజం నెలకొల్పారన్నారు. వితంతు పునర్వివాహాలను సమర్థించడంతోపాటు అనాధల కోసం ఆశ్రమాలను స్థాపించారు. "గులాంగిరి", "తృతీయ రత్న" వంటి పూలే రచనలు బహుళ పాశ్చర్యం పొందై అన్నారు.పక్షవాతం వచ్చి శరీరం ఒక పక్క పని చేయకపోయినా ఎడమచేత్తో తన చివరి పుస్తకం "సార్వజనిక సత్య ధర్మ" ను పట్టుదలతో పూర్తి చేసి 63 ఏళ్లకే తుది శ్వాస విడిచారు జ్యోతిబా. ఆయన కృషికి గుర్తింపుగా రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ గురుకుల పాఠశాలలకు మహాత్మ జ్యోతిబా పూలే పేరు పెట్టడం విశేషం. నా ముగ్గురు గురువుల్లో ఒకరిగా పూలేను పేర్కొన్నారు బాబాసాహెబ్ అంబేద్కర్. ధనుంజయకీర్ "మహాత్మ జ్యోతిబాపూలే" మన సాంఘిక విప్లవ పితామహుడు అనే పేరుతో ఆయన జీవిత చరిత్ర రచించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు కడప అసెంబ్లీ కో-ఆర్డినేటర్ బండి జకరయ్య,ఏ.ఐ.సీ.సీ. కో-ఆర్డినేటర్ అబ్దుల్ సత్తార్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మూరతోటి విజయ్ కుమార్, సుశీల్ కుమార్, రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షులు మైనుద్దీన్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఆర్టిఐ చైర్మెన్ కోటపాటి లక్ష్మయ్య, దాసరి శ్రీనివాసులు, మహమ్మద్ హుస్సేన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చాన్ భాష, రఫీఖ్ ఖాన్, రఫీఖ్ ఖాన్ (ఎన్.ఆర్.ఐ) కమాల్ భాష, జహూర్ తదితరులు పాల్గొన్నారు.


# ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు.

- ఎస్సై తిరుపాల్ నాయక్.



**వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్ 11**
వాహనదారులు ప్రతి ఒక్కరు లైసెన్స్ కలిగి ఉండాలని ఎస్సై తిరుపాల్ నాయక్ తెలిపారు. శనివారం గండి రోడ్డు లోని రవి రెడ్డి పెట్రోల్ బంక్ ప్రాంతంలో వాహనాలు తనిఖీ నిర్వహించారు. లైసెన్సులు లేని వారికి జరిమానా విధించారు. అనంతరం ఎస్ఐ తిరుపాల్ నాయక్ మాట్లాడుతూ వాహనదారులు ప్రతి ఒక్కరు లైసెన్స్ కలిగి ఉండాలని అన్నారు. వాహనాలు రికార్డులు తప్పనిసరిగా ఉంచుకోవాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం,మైనర్లకు వాహనాలు ఇవ్వడం చట్టరీత్యా నేరమని,అలాగే సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం ప్రమాదకరమన్నారు. వీటి పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఇంటి నుండి బయటికి వచ్చే సందర్భంలో వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించి వాహన పత్రాలు తమ లైసెన్సులు కలిగి ఉండాలని వాహనదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది సాయిబాబా, సుదర్శన్, డ్రైవర్ వెంకటేష్ పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో ఆంజనేయస్వామికి విశేష పూజలు



**సింహాద్రిపురం కదిలించే వార్త ఏప్రిల్ 11**
సింహాద్రిపురం గ్రామంలో అతి పురాతనమైన ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారాన్ని పురస్కరించుకుని ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస్ ఆచార్య ఆధ్వర్యంలో ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వేకువజామునే స్వామివారికి పంచామృత అబి .షేకం సహస్రనామార్చన అష్టోత్తర శతనామావళి ఆకు పూజ తదితర పూజ కైకర్యాల అనంతరం స్వామివారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రధాన అర్చకులు నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతి శనివారం ,మంగళవారం భక్తులు మహిళలు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకొని విశేష పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించి పూజలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటు చేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు ఆలయ నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా జ్యోతిరావు పూలే గొప్ప సంఘసంస్కర్త, సామాజిక విప్లవ జ్యోతి.

- డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి.



**వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్ 11**
మహాత్మా జ్యోతిరావు పూలే గొప్ప సంఘసంస్కర్త,సామాజిక విప్లవ జ్యోతి, సంఘ సేవకుడు అని రాజ్యసభ మాజీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి కొనియాడారు. శనివారం వేంపల్లి లో కాంగ్రెస్ నాయకులు జ్యోతిరావు పూలే 200 జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ 200 సంవత్సరాల క్రితం సమాజంలో అస్పృశ్యత,అంటరానితనం ఎక్కువగా ఉన్న రోజుల్లోనే అస్పృశ్యత నివారణ కోసం పూలే నిర్విరామ కృషి చేశారన్నారు. స్త్రీలకు,అణగారిన వర్గాల వారికి విద్య ఎందుకు అనే రోజుల్లోనే స్త్రీ విద్య వ్యాప్తికి,అణగారిన వర్గాల వారి ఉద్ధరణ కోసం పూలే కృషి చేశారు. భార్య సావిత్రిబాయి తో కలిసి పూణేలో తొలి మహిళా పాఠశాలను నెలకొల్పాడు. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ఉద్యమించాడు. వితంతు వివాహాలను ప్రోత్సహించాడు. పూలే జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శం, అనుసరణీయం,మార్గదర్శకం,స్ఫూర్తిదాయకం అని తులసి రెడ్డి కీర్తించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ సుబ్రమణ్యం, వేంపల్లి మండల శాఖ అధ్యక్షుడు బీగాల రామకృష్ణ,కాంగ్రెస్ సీనియర్ నాయకులు అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న ,బండారు వెంకటేశు,నామా వినయ్,సతీష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఏపీసీసీ పదవికి షర్మిల రాజీనామా చేయాలి

- జడ్పిటిసి తాటిగుట్ల శివప్రసాద్ రెడ్డి



**చక్రాయపేట కదిలించే వార్త ఏప్రిల్ 11**
ఏపీసీసీ పదవికి షర్మిల రాజీనామా చేసి తెలంగాణ కు వెళ్లి పోవాలని చక్రాయపేట జడ్పిటిసి తాటిగొట్ల శివప్రసాద్ రెడ్డి ధ్వజమెత్తారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ని, కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ని విమర్శించడానికేనా నీకు ఏపిసిసి పదవి ఇచ్చింది అని మండిపడ్డారు. పదేపదే జగన్ మోహన్ రెడ్డి ని, అవినాష్ రెడ్డి ని ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిల విమర్శించడం తగదన్నారు. అధికారంలో ఉన్న పార్టీ పైన, ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీల పైన పోరాటం చేయాలి కానీ నీవు కేవలం నీ స్వార్థం కోసం, ఆస్తి కోసం వైయస్ జగన్మోహన్ రెడ్డి పైన విమర్శలు చేయడం మంచి పద్ధతి కాదని అన్నారు. నీలాంటి వారంతా ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా, అక్రమ కేసులు పెట్టినా అన్నిటిని తట్టుకొని జిల్లా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి అవినాష్ రెడ్డి అని అన్నారు. అవినాష్ రెడ్డి అంటే జిల్లా ప్రజలకు, రైతులకు ఒక ధైర్యం, ఒక భరోసా అని అన్నారు. నువ్వు జిల్లా అంత తిరిగి ఆయన పై బురద చల్లే ప్రయత్నం చేసిన, ఆయన ప్రతిష్ట దిగజార్చాలనే ప్రయత్నం చేసినా, ప్రజలు అవినాష్ రెడ్డి ని ఎంపీ గా పట్టం కట్టారని అన్నారు. జగన్ మావిగన్ ఆలోచనను అయిదున్నర కోట్ల మంది ప్రజలు హర్షిస్తుంటే షర్మిలమ్మ జోక్ అని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. జగన్ చెల్లివి, వైయస్సార్ కూతురువి కాబట్టే నీకు ప్రజలు గౌరవం ఇస్తున్నారని, ఇకమీదట జగన్ మోహన్ రెడ్డి మీద అవినాష్ రెడ్డి మీద అనవసర ఆరోపణలు చేస్తే ప్రజలు సహించే పరిస్థితిలో లేరన్నారు. ఆంధ్రప్రదేశ్ లో ఎంతో మంది సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఉన్నారని, నీవు తెలంగాణ నుంచి వచ్చి ఆంధ్రప్రదేశ్ లో పీసీసీ పదవి పొందడంపై కొంతమంది ఆంధ్రప్రదేశ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు అసంతృప్తితో ఉన్నారని చెప్పారు. నీవు తక్షణమే ఏపిసిసి పదవికి రాజీనామా చేసి తెలంగాణ కు వెళ్లి పోవాలని అన్నారు. లేకుంటే ఇటు ఏపీ లోను , అటు తెలంగాణ లోను కాంగ్రెస్ పార్టీ కనుమరుగవుతుందని తాటిగొట్ల శివప్రసాద్ రెడ్డి హెచ్చరించారు.

# జ్యోతిరావు పూలే కృషి మనందరికీ మార్గనిర్దేశకం

- నగర అధ్యక్షుడు సయ్యద్ గౌస్ పీర్



కడప ఏప్రిల్ 11 కదిలించే వార్తకడప నగరంలోని పాత బస్ స్టాండ్ వద్ద శనివారం జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలదండాలు వేసి, వారి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కడప డివిజన్ ఇంచార్జ్‌లు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సయ్యద్ గౌస్ పీర్ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే వారి జీవితం, వారి కృషి మనందరికీ మార్గనిర్దేశకమని, వారి ఆలోచనలు ఇప్పటికీ ప్రస్తుత యువతకు ప్రేరణగా నిలుస్తున్నాయని తెలిపారు. సమాజంలో కుల వివక్ష నిర్మూలన కోసం, బాలికల విద్యాభివృద్ధి కోసం జ్యోతిరావు పూలే చేసిన కృషి చారిత్రాత్మకమని పేర్కొన్నారు. మహిళా విద్యకు పునాది వేసిన గొప్ప సామాజిక సంస్కర్తగా ఆయన నిలిచారని అన్నారు.ఇప్పటి యువత జ్యోతిరావు పూలే గారి గొప్ప కార్యాలను తెలుసుకోవాల్సిన అవసరం ఉందని, ఆయన చూపిన మార్గాన్ని అనుసరించి సమానత్వం, సామాజిక న్యాయం సాధనలో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. 1848 లో ఆయన స్థాపించిన శీతల పాఠశాలలు కుల వివక్ష నిర్మూలన, బాలికల విద్యా ప్రాధాన్యత వంటి అంశాల్లో ఆయన తీసుకున్న మార్గాలు మనందరికీ ఆదర్శంగా నిలుస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో కడప డివిజన్ ఇంచార్జ్ ఫజలుల్లా, సాదిక్ సౌదాగర్, హాజీ భాయ్, సిద్ధిక్, సయ్యద్ అన్వర్, సుబ్రహ్మణ్యం, సర్దార్, షేక్ అన్వర్, సులేమాన్, గౌరి దేవి, హమీదా ఖానమ్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సామాజిక విప్లవ జ్యోతి..జ్యోతి రావు పూలే



- పూలే విగ్రహానికి నివాళులు అర్పించిన అనంతరం నినాదాలు చేస్తున్న ఎమ్మెల్సీ యం.వి.రామచంద్రారెడ్డి, మాజీ మేయర్ కె.సురేష్ బాబు, వైసీపీ నాయకులు

**కడప ఏప్రిల్ 11 కదిలించే వార్త**

భారతదేశ సామాజిక చరిత్రలో సంస్కరణల దీప్తిని వెలిగించిన మహనీయుల్లో మహాత్మ జ్యోతిరావు పూలే చిరస్థాయిగా నిలిచిపోతారని పలువురు రాజకీయ, ప్రజా, బీసీ సంఘాల – నాయకులు కొనియాడారు. చిన్ననాటి నుంచే సమాజంలో ఉన్న అసమానతలను గమనించి వాటిని నిర్మూలించేందుకు పూలే అవిరల కృషి జ చేశారని కొనియాడారు. కులవివక్ష, అజ్ఞానం, అణచివేతలపై ఆయన చేసిన 5 పోరాటం భారత సమాజాన్ని మేలుకొలిపిందని ప్రశంసించారు. మహాత్మ జ్యోతిరావు పూలే 200వ జయంతి వేడుకలు ఈరోజు ఘనంగా జరిగాయి.నగరంలోని పాత బస్టాండ్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి రాజకీయ, ప్రజా, బీసీ సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు రాజకీయ, ప్రజా, బీసీ సంఘాల నాయకులు మాట్లాడుతూజ్యోతి రావు పూలే విద్యకు అత్యంత ఐ ప్రాముఖ్యత ఇచ్చారన్నారు. మహిళలకు, దళితులకు విద్య అందించడాన్ని ఐ సమాజం వ్యతిరేకించినప్పటికీ, ఆయన వెనుకడుగు వేయలేదని, తన భార్య ఐ సావిత్రిబాయి పూలే సహకారంతో 1848లో పూణేలో మొదటి బాలికల పాఠశాల తా ను ప్రారంభించి భారతదేశంలో మహిళా విద్యకు ఆధ్యుడయ్యారన్నారు. పూలే కేవలం ఒక విద్యాపరంగా మాత్రమే కాకుండా సామాజిక సమానత్వం కోసం కూడా పోరాటం చేసి కులవ్యవస్థ ద వల్ల అణగారిన వర్గాలపై జరుగుతున్న అన్యాయాలను ఆయన తీవ్రంగా ఖండించారని పేర్కొన్నారు. సత్యశోధక సమాజం అనే సంస్థను స్థాపించి, సమాజంలో సమానత్వం, న్యాయం, సోదరభావం పెంపొందించేందుకు విశేష కృషి చేశారని గుర్తుకు చేసుకున్నారు.మహాత్మా పూలే రచయిత గానూ గుర్తింపు పొందారు. "గులామగిరి" వంటి రచనల ద్వారా ఆయన సమాజంలోని అసమానతలను ఎత్తిచూపారని తెలిపారు. బ్రిటిష్ పాలనలో ఉన్నప్పటికీ, ఆయన లక్ష్యం భారతీయ సమాజంలోని అంతర్గత సమస్యలను పరిష్కరించడం, రైతుల సమస్యలపై కూడా ఆయన పోరాటం చేశారన్నారు. మహిళా సాధికారత కోసం పూలే చేసిన కృషి అపార మన్నారు. బాల్యవివాహాలు, సతీసహగమనం వంటి దురాచారాలను ఆయన వ్యతిరేకించి విధవరాలైన మహిళలకు సహాయం చేయడం, వారి పునర్వివాహానికి ప్రోత్సాహం ఇవ్వడం వంటి చర్యలు ఆయన సామాజిక దృష్టిని ప్రతిబింబించాయని పేర్కొన్నారు. మహాత్మా జ్యోతి రావు పూలే జీవితం ' నేటి తరానికి స్ఫూర్తి, సమానత్వం, విద్య, న్యాయం కోసం ఆయన చేసిన పోరాటం భారత రాజ్యాంగ విలువలకు పునాది వేసిందన్నారు. కాగా జ్యోతిరావు పూలే విగ్రహానికి మాజీ ఉప ముఖ్యమంత్రి ఎస్ బి. అంజాద్ భాష, ఎమ్మెల్సీ ఎమ్.వి .రామచంద్రారెడ్డి, మాజీ మేయర్లు కే .సురేష్ బాబు పాకా సురేష్, మాజీ డిప్యూటీ మేయర్ బండి నిత్యానంద రెడ్డి, నగరపాలక సంస్థ కమిషనర్ రాకేశ్ చంద్ర, జిల్లా బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గోవిందు నాగరాజు, త్రివిక్రమ్ సింగ్, కళ్యా సుధాకర్ తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

# ఘనంగా పూలే 200వ జయంతి వేడుకలు

## రాజకీయ, ప్రజా సంఘాల, బీసీ నేతల ఘన నివాళి



- పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్. శ్రీనివాసరెడ్డి, టీడీపీ నాయకులు

**కడప ఏప్రిల్ 11 కదిలించే వార్త**

భారతదేశ సామాజిక చరిత్రలో సంస్కరణల దీప్తిని వెలిగించిన మహనీయుల్లో మహాత్మ జ్యోతిరావు పూలే చిరస్థాయిగా నిలిచిపోతారని పలువురు రాజకీయ, ప్రజా, బీసీ సంఘాల నాయకులు కొనియాడారు. చిన్ననాటి నుంచే సమాజంలో ఉన్న అసమానతలను గమనించి వాటిని నిర్మూలించేందుకు పూలే అవిరల కృషి చేశారని కొనియాడారు. కులవివక్ష, అజ్ఞానం, అణచివేతలపై ఆయన చేసిన 5 పోరాటం భారత సమాజాన్ని మేలుకొలిపిందని ప్రశంసించారు. మహాత్మ జ్యోతిరావు పూలే 200వ జయంతి వేడుకలు ఈరోజు ఘనంగా జరిగాయి. నగరంలోని పాత బస్టాండ్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి రాజకీయ, ప్రజా, బీసీ సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు రాజకీయ, ప్రజా, బీసీ చ సంఘాల నాయకులు మాట్లాడుతూజ్యోతి రావు పూలే విద్యకు అత్యంత ఐ ప్రాముఖ్యత ఇచ్చారన్నారు. మహిళలకు, దళితులకు విద్య అందించడాన్ని ఐ సమాజం వ్యతిరేకించినప్పటికీ, ఆయన వెనుకడుగు వేయలేదని, తన భార్య ఐ సావిత్రిబాయి పూలే సహకారంతో 1848లో పూణేలో మొదటి బాలికల పాఠశాల తా ను ప్రారంభించి భారతదేశంలో మహిళా విద్యకు ఆధ్యుడయ్యారన్నారు. పూలే కేవలం ఒక విద్యాపరంగా మాత్రమే కాకుండా సామాజిక సమానత్వం కోసం కూడా పోరాటం చేసి కులవ్యవస్థ ద వల్ల అణగారిన వర్గాలపై జరుగుతున్న అన్యాయాలను ఆయన తీవ్రంగా ఖండించారని పేర్కొన్నారు "సత్యశోధక సమాజం" అనే సంస్థను స్థాపించి, సమాజంలో సమానత్వం, న్యాయం, సోదరభావం పెంపొందిం చేందుకు విశేష కృషి చేశారని గుర్తుకు చేసుకున్నారు. మహాత్మా పూలే రచయిత గానూ గుర్తింపు పొందారు. "గులామగిరి" వంటి రచనల ద్వారా ఆయన సమాజంలోని అసమానతలను ఎత్తిచూపారని తెలిపారు. బ్రిటిష్ పాలనలో ఉన్నప్పటికీ, ఆయన లక్ష్యం భారతీయ సమాజంలోని అంతర్గత సమస్యలను పరిష్కరించడం, రైతుల సమస్యలపై కూడా ఆయన పోరాటం చేశారన్నారు. మహిళా సాధికారత కోసం పూలే చేసిన కృషి అపార మన్నారు. బాల్యవివాహాలు, సతీసహగమనం వంటి దురాచారాలను ఆయన వ్యతిరేకించి విధవరాలైన మహిళలకు సహాయం చేయడం, వారి పునర్వివాహానికి ప్రోత్సాహం ఇవ్వడం వంటి చర్యలు ఆయన సామాజిక దృష్టిని ప్రతిబింబించాయని పేర్కొన్నారు. మహాత్మా జ్యోతి రావు పూలే జీవితం ' నేటి తరానికి స్ఫూర్తి, సమానత్వం, విద్య, న్యాయం కోసం ఆయన చేసిన పోరాటం భారత రాజ్యాంగ విలువలకు పునాది వేసిందన్నారు. కాగా జ్యోతిరావు పూలే విగ్రహానికి టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్, శ్రీనివాసరెడ్డి టిడిపి నాయకులు హరిప్రసాద్, గోవర్ధన్ రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షుడు జంగిటి వెంకటసుబ్బారెడ్డి, బిజెపి స్టేట్ మీడియా ప్యానలిస్ట్ బాలకృష్ణ యాదవ్, నగరపాలక సంస్థ కమిషనర్ రాకేశ్ చంద్ర, సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు సరస్వతి, జిల్లా బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గోవిందు నాగరాజు, త్రివిక్రమ్ సింగ్, కళ్యా సుధాకర్ తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

# రాజధాని ప్రాంతాన్ని ఫ్రీ జోన్ గా ప్రకటించాలి.

- డాక్టర్ నర్రెరెడ్డి తులసి రెడ్డి.



**వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్ 11**

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిని ఫ్రీ జోన్ గా ప్రకటించాలని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. తులసి రెడ్డి శనివారం వేంపల్లి లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగాల నియామకాలు, పదోన్నతులు, బదిలీలు, విద్యాసంస్థల్లో ప్రవేశాల వంటి విషయాలలో స్థానిక, స్థానికేతరకు సంబంధించి రాష్ట్రాన్ని 26 జిల్లాలుగా, 6 జోన్లుగా,రెండు మల్టీ జోన్లుగా ప్రభుత్వం ప్రకటించడం జరిగిందన్నారు. ఇందులో స్థానికులకు 95%,స్థానికేతరులకు ఐదు శాతంగా ప్రకటించడం జరిగింది. శ్రీకాకుళం, విజయనగరం,పార్వతీపురం మన్యం, విశాఖ పట్నం, అనకాపల్లి జిల్లాలను జోన్ 1 కింద, అల్లూరి సీతారామరాజు, తూర్పు గోదావరి, కాకినాడ,అంబేద్కర్ కోనసీమ జిల్లాలను జోన్ 2 కింద, పశ్చిమగోదావరి,ఏలూరు, ఎన్టీఆర్ కృష్ణ జిల్లాలను జోన్ 3 కింద, గుంటూరు, పల్నాడు,బాపట్ల, ప్రకాశం,నెల్లూరు జిల్లాలను జోన్ 4 కింద, తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య,వైఎస్ఆర్ కడప జిల్లాలను జోన్ 5 కింద, కర్నూలు,నంద్యాల, అనంతపురం, శ్రీ సత్య సాయి జిల్లాలను జోన్ 6 కింద చేర్చడం జరిగింది. ఒకటి, రెండు,మూడు జోన్లను మల్టీ జోన్ వన్ కింద, జోన్ 4, 5, 6 లను మల్టీ జోన్ రెండు కింద చేర్చడం జరిగింది. రాష్ట్ర సచివాలయం రాజభవన్, హైకోర్టు,శాసనసభ, శాసనమండలి, హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్లు ఇవన్నీ మల్టీ జోన్ రెండు కింద ఉన్న, జోన్ నాలుగులో, గుంటూరు జిల్లాలో ఉన్నాయి,వీటిలో విద్యా,ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.ఇవి రాష్ట్ర ప్రజ లందరికీ సంబంధించిన కార్యాలయాలు. కాబట్టి రాష్ట్రంలోని అందరికీ వీటిలో సమాన అవకాశాలు ఉండాలి. సమాన అవకాశాలు ఉండాలి అంటే రాజధాని ప్రాంతంలోని రాష్ట్ర సచివాలయం,రాజ్ భవన్, హైకోర్టు,అసెంబ్లీ,శాసనమండలి, హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్లను ఫ్రీ జోన్ గా ప్రకటించాలి.ఫ్రీ జోన్ గా ప్రకటించకపోతే రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల వారికి వీటిలోకేవలం ఐదు శాతం మాత్రమే అవకాశాలుంటాయి. స్థానికులకు 95% అవకాశాలుంటాయి.రాజధాని ప్రాంతం అందరిదీ అన్న భావన రాష్ట్రంలోని మిగతా ప్రాంతాల వారిలో ఉండకుండా పోయే ప్రమాదం ఉంటుంది. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో కూడా రాష్ట్ర సచివాలయం,అసెంబ్లీ శాసనమండలి హెడ్ అఫ్ ది డిపార్ట్మెంట్ లను ఫ్రీ జోన్ గా ప్రకటించడం జరిగింది .అదేవిధంగా నవ్యాంధ్రప్రదేశ్ లో రాజధాని ప్రాంతంలో ఉన్న రాష్ట్ర సచివాలయాన్ని, రాజభవన్ హైకోర్టును, శాసనసభను,శాసనమండలిని, హెడ్ ఆఫ్ ది డిపార్టుమెంట్లను ఫ్రీ జోనుగా ప్రకటించాలని తులసిరెడ్డి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు.

# జనగణన దేశ అభివృద్ధి ప్రణాళికలకు పునాది

- జనగణన పై సమగ్ర అవగాహన ఫీల్డ్ సర్వే





**పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 11**

జనగణన--2027 నిర్వహణను సమర్థవంతంగా చేపట్టేందుకు రెవెన్యూ డివిజనల్ అధికారి మరియు స్పెషల్ ఆఫీసర్ పులివెందుల పురపాలక సంఘం, సెన్సస్ ఛార్జ్ ఆఫీసర్ మరియు మునిసిపల్ కమీషనర్, పులివెందుల పురపాలక సంఘం వారి ఆధ్వర్యంలో పురపాలక సంఘ కార్యాలయంలోని కౌన్సిల్ హాల్లో ఎన్యూమరేటర్స్ మరియు సూపర్వైసర్స్ కు ఫీల్డ్ ట్రైనర్స్ చే గత రెండు రోజులు విస్తృత స్థాయి శిక్షణ కార్యక్రమం ఘనంగా నిర్వహించి శిక్షణ కార్యక్రమం లో భాగంగా గురువారం ఎన్యూమరేటర్స్ మరియు సూపర్వైసర్స్ కు జనగణన పై సమగ్ర అవగాహన కల్పించేందుకు ఫీల్డ్ సర్వే నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ చిన్నయ్య పులివెందుల డివిజన్ మున్సిపల్ అధికారులు, శాఖాధికారులు, ఫీల్డ్ సిబ్బంది మరియు నియమిత ఎన్యూమరేటర్స్ మరియు సూపర్వైసర్స్ పాల్గొన్నారు. ఆర్డీవో పులివెందుల వారు సదరు ఫీల్డ్ సర్వే నందు గృహాల వారీగా వివరాల సేకరణ విధానం, మొబైల్/డిజిటల్ అప్లికేషన్ వినియోగం, జనగణన మార్గదర్శకాలు, డేటా ఎంట్రీ ప్రక్రియ, అలాగే సమాచార సేకరణలో ఖచ్చితత్వం మరియు సమయపాలన ప్రాముఖ్యత గురించి వివరిస్తూ శిక్షణలో పాల్గొన్న వనరుల వ్యక్తులు జనగణన దేశ అభివృద్ధి ప్రణాళికలకు పునాది అని పేర్కొంటూ, సేకరించబడే సమాచారం ప్రభుత్వ విధానాల రూపకల్పనలో కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు. ప్రతి ఎన్యూమరేటర్ మరియు సూపర్వైసర్ బాధ్యతతో, నిబద్ధతతో పనిచేసి నిజమైన మరియు సంపూర్ణమైన సమాచారాన్ని సేకరించాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఫీల్డ్ స్థాయిలో ఎదురయ్యే సమస్యలను సమర్థంగా పరిష్కరించేందుకు తగిన మార్గదర్శకాలు కూడా అందించారు.కార్యక్రమం చివరలో ఇంటరాక్టివ్ సెషన్ నిర్వహించి, పాల్గొనేవారి సందేహాలకు సమగ్ర సమాధానాలు ఇవ్వబడింది.

# నడివీధి గంగమ్మ తల్లి పూజ హోమాలు



కడప ఏప్రిల్ 11 కదిలించే వార్త కడప నగరం హనుమప్ప వీధిలోగల శ్రీవాయు లింగేశ్వరస్వామి సమేత శ్రీ నడివీధి గంగమ్మ తల్లీ వార్షికోత్సవ జాతరలోప్రతిఒక్కరూ పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని ఆలయ నిర్వాహకులుగోపాల్సింగ్, మహిళా భక్తులు పిలుపునిచ్చారు. ఆలయ ఆవరణలో ఇందుకుసంబంధించిన కరపత్రాలను గోపాల్సింగ్ ఇతర మహిళా భక్తులతో హోమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 5 నుంచి15వ తేది వరకు 6వ వార్షికోత్సవ జాతర ఉత్సవాలుజరుగుతున్నాయన్నారు. నడివీధి గంగమ్మ తల్లి జాతర శుభ పర్వదాఇనసందర్భంగా అమ్మవారి ఆలయంలో పది రోజులపాటు ప్రతిరోజు ఉదయం 6గంటల నుంచి అమ్మవారికి ప్రత్యేక అలంకారాలు కుంకుమార్చనలు, పుష్పార్చనలు, ఆడబిడ్డలకు వాయినాలు, పెళ్లికాని ఆడబిడ్డలకు తాంబూలాలప్రధానం ఉంటుంద న్నారు. వీటితోపాటు హోమాలు ఉంటాయన్నారు. శ్రీబ్రాహ్మణపల్లి చంద్రమౌళిశర్మ ఆధ్వర్యంలో పూజలు కొనసాగుతాయన్నారు.చివరిరోజు 15వతేది మధ్యాహ్నం భక్తులకు పెద్ద ఎత్తున అన్నప్రసాద విరణ ఉంటుందని తెలిపారు. భక్తులు ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారి కృపా కటాక్షాలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నడివీది గంగమ్మ తల్లీ ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

## మహాకుంభాభిషేక కార్యక్రమానిర్వానకు టెండర్ల ఆహ్వానం.

- ఆలయ ఈవో గురు ప్రసాద్.



చక్రాయిపేట కదిలించే వార్త ఏప్రిల్ 11

పవిత్రమైన గండి పుణ్యక్షేత్రంలోని వీరాంజనేయ స్వామి ఆలయంలో మే 8వ తేదీన జరిగే మహా కుంభాభిషేక నిర్వహణకు టెండర్లు నిర్వహిస్తున్నామని ఆలయ ఈవో పట్టెం గురు ప్రసాద్ తెలిపారు. ఈ తండరు ఈనెల 13 వ తారీఖున సోమవారం నిర్వహించబడునని తెలియజేశారు.మహా కుంభాభిషేక సందర్భంగా షామియానాలు, పందిరిలు,భారీ కేడ్ల ఏర్పాట్లు, లైటింగ్ డెకరేషన్లు, స్వాగతా ఆర్చులు,తదితర పనులకు టెండర్లను నిర్వహిస్తున్నామని తెలియజేశారు . ఆసక్తి గలవారు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## పూలే ఆశయ సాధనే లక్ష్యం.

## జనసేన నేత డాక్టర్ దాసరి రవి శంకర్.



వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్ 11

స్థానిక పట్టణంలో మహాత్మ జ్యోతి రావు పూలే 200వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ దాసరి రవిశంకర్ కార్యాలయం ఆవరణలో మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జనసేన నేత డాక్టర్ దాసరి రవిశంకర్ మాట్లాడుతూప్రతి సంవత్సరం ఏప్రిల్ 11వ తేదీన జ్యోతిబా పూలే జయంతిని ఘనంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.మహాత్మ జ్యోతిరావు పూలే ఒక గొప్ప సామాజిక సంఘ సంస్కర్తగా నిలిచారని, సమానత్వం కోసం ఆయన చేసిన కృషి అపారమని పేర్కొన్నారు. బాలికల విద్యకు ప్రాధాన్యత ఇచ్చిన తొలి సంస్కర్తల్లో ఆయన ఒకరని, కులవ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడుతూ సమాజంలో సమానత్వం, విద్యా విస్తరణకు చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు.అలాగే, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ అనుసరించి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నారాయణ, కృష్ణమోహన్,గంగన్న,జగన్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రగిరిలో క్రీడా వికాస కేంద్రం

## ప్రారంభానికి సిద్ధం ఎమ్మెల్యే నాని చైర్మన్ రవి



తిరుపతి రూరల్ కదిలించే వార్త 11 ఏప్రిల్ చంద్రగిరిలో ఈనెల 15వ తేదీన రాష్ట్ర ఐటి మరియు విద్యాశాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ ప్రారంభించబోయే స్వర్గీయ నారా రామ్మూర్తి నాయుడు క్రీడా వికాస కేంద్రాన్ని చంద్రగిరి ఎమ్మెల్యే పులవర్తి నాని తో కలిసి పరిశీలించిన శాప్ చైర్మన్ రవి నాయుడు ఈ సందర్భంగా పులివర్తి నాని ,రవి నాయుడు మాట్లాడుతూ, గత ప్రభుత్వం లో నిలిచిపోయిన ఈ క్రీడా వికాస కేంద్రాన్ని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మళ్లీ నిధులు మంజూరు చేసి తక్కువ సమయంలోనే నిర్మాణాన్ని పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ కేంద్రంలో హాకీ కోర్టు, బాల్ బ్యాడ్మింటన్, ఖో ఖో, కబడ్డీ, ఫుట్బాల్ మరియు బ్యాడ్మింటన్ కోర్టులు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.చంద్రగిరి పరిసర ప్రాంతాల్లోని క్రీడాకారులకు సాధనకు ఈ కేంద్రం ఎంతో ఉపయోగపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.అనంతరం, అధికారులతో కలిసి ప్రారంభోత్సవ ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించి అవసరమైన సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, క్రీడా విభాగ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతిరావు పూలే గొప్ప సంఘసంస్కర్త, సామాజిక విప్లవ జ్యోతి.

- డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి.



వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్ 11


మహాత్మా జ్యోతిరావు పూలే గొప్ప సంఘసంస్కర్త,సామాజిక విప్లవ జ్యోతి, సంఘ సేవకుడు అని రాజ్యసభ మాజీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి కొనియాడారు. శనివారం వేంపల్లి లో కాంగ్రెస్ నాయకులు జ్యోతిరావు పూలే 200 జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ 200 సంవత్సరాల క్రితం సమాజంలో అస్పృశ్యత,అంటరానితనం ఎక్కువగా ఉన్న రోజుల్లోనే అస్పృశ్యత నివారణ కోసం పూలే నిర్విరామ కృషి చేశారన్నారు. స్త్రీలకు,అణగారిన వర్గాల వారికి విద్య ఎందుకు అనే రోజుల్లోనే స్త్రీ విద్య వ్యాప్తికి,అణగారిన వర్గాల వారి ఉద్ధరణ కోసం పూలే కృషి చేశారు. భార్య సావిత్రిబాయి తో కలిసి పూణేలో తొలి మహిళా పాఠశాలను నెలకొల్పాడు. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ఉద్యమించాడు. వితంతు వివాహాలను ప్రోత్సహించాడు. పూలే జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శం, అనుసరణీయం,మార్గదర్శకం,స్ఫూర్తిదాయకం అని తులసి రెడ్డి కీర్తించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ సుబ్రమణ్యం, వేంపల్లి మండల శాఖ అధ్యక్షుడు బీగాల రామకృష్ణ,కాంగ్రెస్ సీనియర్ నాయకులు అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న ,బండారు వెంకటేశు,నామా వినయ్,సతీష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే



తిరుపతి రూరల్ కదిలించే వార్త 11 ఏప్రిల్ తిరుపతి లో 42వ డివిజన్ పరిధిలోని ద్వారకానగర్ లో 16 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డుకు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు శనివారం ఉదయం భూమి పూజ నిర్వహించారు. గుంతలమయమైన రోడ్డు స్థానంలో సీసీ రోడ్డుని నిర్మించనున్నారు. వీలైనంత త్వరగా రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని ఆయన ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. కార్పొరేషన్ పరిధిలోని అన్ని డివిజన్లలో రోడ్లను బాగు చేస్తున్నట్టు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. మట్టి రోడ్ అనేది లేకుండా సీసీ రోడ్ల నిర్మాణం కొనసాగిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఏళ్ల కిందటి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ను భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా నిర్మించేందుకు ప్రభుత్వం రెడీగా ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ ఈఈ తులసి కుమార్, గంగమ్మ గుడి పాలక మండలి చైర్మన్ మహేష్ యాదవ్, రాజా రెడ్డి, హరిశంకర్, హెచ్ డిసి సభ్యులు మునస్వామి, టౌన్ బ్యాంక్ డైరెక్టర్ అనిల్ రాయల్, రూపేష్ రాయల్, రమణ రాయల్, రాజేష్ ఆచ్చారి, ఆళ్వార్ మురళీ ,రమణ రెడ్డి, సురేంద్ర, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించిన టిడిపి నాయకులు



వెదురుకుప్పం కదిలించే వార్త ఏప్రిల్ 11రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డా.వి.ఎం థామస్ గారి ఆదేశాల మేరకు వెదురుకుప్పం మండల కేంద్రంలో అంబేద్కర్ సర్కిల్లో వెదురుకుప్పం టిడిపి మండల అధ్యక్షులు మోహన్ మురళి ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించిన టిడిపి నాయకులు ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు అశోక్ రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీనాథ్ రెడ్డి,సింగిల్ విండో చైర్మన్ సుధాకర్ రెడ్డి,ఏఎంసి వైస్ చైర్మన్ దేవరాజు నాయుడు, పార్లమెంట్ కార్యానిర్వహక కార్యదర్శి చంగల్రాయిరెడ్డి,నియోజకవర్గ టిఎన్టిసి అధ్యక్షులు బాబు నాయుడు, క్లస్టర్ త్రీ కన్వీనర్ చంద్రబాబు రెడ్డి,క్లస్టర్ ఫోర్ కన్వీనర్ రమణారెడ్డి, మండల టిడిపి ఉపాధ్యక్షులు అక్కిం.మధు, మండల టిడిపి కారునిర్వాక కార్యదర్శి విక్రం రెడ్డి, యూనిట్ కన్వీనర్ లు భాస్కర్ రెడ్డి, రాజశేఖర్ వర్మ,తిరుమలరెడ్డి, ఏఎంసి డైరెక్టర్ బాలాజీ రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు వెంకటాద్రి నాయుడు,అనిల్, మాజీ సర్పంచ్ శశి ఆనంద్ రెడ్డి, నాయకులు పోతుగంటి. వెంకటేష్, శ్రీరాములనాయుడు,మాధవ నాయుడు,విష్ణువర్ధన్ రెడ్డి, నాగరాజరెడ్డి,ప్రశాంత్, ఏఎంసి రెడ్డి,కుమార్, తిమ్మరాజు, గాంధీ,చంద్రశేఖర్, అర్జున్ రామచంద్రయ్య,లోకనాథ్ రెడ్డి, నాగరాజు,కుప్పయ్య, జయచంద్ర, బీజేపీ నాయకులు హనుమంత్ రెడ్డి,సిద్దయ్య, జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి గిరిజరెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## కేంద్రం సంచలన నిర్ణయం.. డీజిల్ ఎగుమతి సుంకం భారీగా పెంపు

:సాధారణంగా రిఫైనరీ కంపెనీలు విదేశాల నుండి ముడి చమురును దిగుమతి చేసుకుని ఇక్కడ శుద్ధి చేస్తాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో ధరలు ఎక్కువగా ఉన్నప్పుడు, ఈ కంపెనీలు దేశీయ అవసరాలను పక్కన పెట్టి, విదేశాలకు ఎగుమతి చేయడం ద్వారా భారీ.. దేశీయ మార్కెట్‌లో ఇంధన కొరత లేకుండా చూసేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పెట్రోలియం ఉత్పత్తుల ఎగుమతులపై సంచలన నిర్ణయం తీసుకుంది. విదేశాలకు ఇంధనాన్ని ఎగుమతి చేయడం ద్వారా భారీగా లాభాలు గడిస్తున్న చమురు కంపెనీల జోరుకు బ్రేకులు వేస్తూ, ఎగుమతి సుంకాన్ని భారీగా పెంచుతూ ఆర్థిక మంత్రిత్వ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ముఖ్యంగా డీజిల్, విమాన ఇంధనం (ఏటీఎఫ్)పై ఈ పన్ను భారం పడనుంది. దేశీయ మార్కెట్‌లో ఇంధన లభ్యతను పెంచడం, ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నారు.డీజిల్, విమాన ఇంధనంపై కొత్త పన్ను రేట్లు ప్రభుత్వం విడుదల చేసిన అధికారిక సమాచారం ప్రకారం, డీజిల్ ఎగుమతిపై విధించే పన్నును రెట్టింపు కంటే ఎక్కువగా పెంచారు. డీజిల్ గతంలో లీటరు డీజిల్ ఎగుమతిపై రూ.21.5 సుంకం ఉండగా, దానిని ఇప్పుడు నేరుగా రూ.55.5కి పెంచారు.

# విద్యా జ్యోతి వెలిగించిన మహాత్మా జ్యోతిబా పూలే : టిటిడి అడిషనల్ ఈవో శ్రీ సిహెచ్ వెంకయ్య చౌదరి





**తిరుపతి కదిలించే వార్త 11 ఏప్రిల్**

తిరుపతి మారుతి ఆడి టోరియంలోమహిళల గౌరవానికి బాల్యం నుంచే విలువల బోధన అవసరం జిల్లా అదనపు న్యాయమూర్తి శ్రీమతి జి.అర్చనఘనంగా 199వ జయంతి వేడుకలు నిర్వహించిన టిటిడిమానవ సమాజాన్ని సంస్కరణల వైపు నడిపించిన గొప్ప సంఘసంస్కర్త మహాత్మా జ్యోతిబా పూలే అని టిటిడి అడిషనల్ ఈవో శ్రీ సిహెచ్ వెంకయ్య చౌదరి తెలిపారు. తిరుపతి మహతి కళాక్షేత్రంలో శనివారం టిటిడి ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిబా పూలే 199వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజ పురోగతికి సామాజిక సంస్కరణలు అవసరమని గ్రహించిన జ్యోతిబా పూలే అణగారిన వర్గాల అభ్యున్నతికి విద్య, జ్ఞానం, ఆత్మవిశ్వాసం, స్వయం నియంత్రణ వంటి విలువలను పెంపొందించే దిశగా కృషి చేశారని తెలిపారు. సమాజంలో అసమానతలను తొలగించడానికి విద్యనే ప్రధాన మార్గంగా భావించి, తన సతీమణి నుంచే విద్యా ప్రబోధాన్ని ప్రారంభించారని వివరించారు. ప్రతి కుటుంబంలో విద్యాభివృద్ధి ఉంటే వైరుధ్యాలు తగ్గుతాయని ఆయన చైతన్యం కల్పించారన్నారు. “గులాం గిరి” వంటి రచనల ద్వారా సామాజిక స్వేచ్ఛకు బాటలు వేసిన మహనీయుడని కొనియాడారు. మహిళల్లో విద్యా చైతన్యం పెంపొందించడంలో ఆయన కృషి విశేషమని గుర్తు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా హాజరైన అదనపు జిల్లా జడ్జి శ్రీమతి జి. అర్చన మాట్లాడుతూ, విద్యా జ్యోతి వెలిగించిన మహనీయుడు జ్యోతిబా పూలే అని పేర్కొన్నారు. నేటి పరిస్థితుల్లో మహిళల పట్ల గౌరవ భావం పెంపొందించడానికి బాల్యం నుంచే సరైన విలువలను బోధించాల్సిన అవసరం ఉందని సూచించారు.ఏపీ సచివాలయ గెజిటెడ్ ఆఫీసర్స్ అధ్యక్షులు శ్రీ కె.వి. కృష్ణయ్య మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో వివక్షను తొలగించడానికి విద్యే ప్రధాన మార్గమని, ప్రతి కుటుంబంలో విద్యాభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలని పిలుపునిచ్చారు.అంతకు ముందు మహతి కళాక్షేత్రంలో శ్రీవారి చిత్రపటానికి పూజలు నిర్వహించి, అనంతరం మహాత్మా జ్యోతిబా పూలే చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. టిటిడి ఉద్యోగులు జ్యోతిబా పూలే జీవిత చరిత్రను నాటక రూపంలో ప్రదర్శించారు. ఈ సందర్భంగా 60 మంది ఉద్యోగులను మహాత్మా జ్యోతిబా పూలే అవార్డులతో సత్కరించారు.సాంస్కృతిక కార్యక్రమాలు అలరించగా, క్విజ్, వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో టిటిడి డిప్యూటీ ఈవో (సంక్షేమం) శ్రీ ఏ. ఆనందరాజు, డా. ఎన్. భీమన్న, మెడికల్ ఆఫీసర్ శ్రీమతి కుసుమ కుమారి తదితరులు, అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు తో కలిసి ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన జిల్లా జాయింట్ కలెక్టర్

**- మహాత్మా జ్యోతిబాపూలే గొప్ప సామాజిక సంస్కర్త జాయింట్ కలెక్టర్ ఆర్.గోవిందరావు**

**- మహిళలను ముందడుగు వేయించాలని, చదువు నేర్పించాలని, బాలికలకు మొట్టమొదటగా స్కూల్ ఏర్పాటు చేశారు స్థానిక ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు**





**తిరుపతి కలెక్టరేట్ కదిలించే వార్త 11 ఏప్రిల్**

తిరుపతిలో మహాత్మా జ్యోతిరావు ఫూలే గొప్ప సామాజిక సంస్కర్త. ఆయన ఉన్నత ఆశయాలు, ఆచరణలు, ఆలోచనలు దిశగా ప్రతి ఒక్కరు నడవాలని జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు తెలిపారు. శనివారం ఉదయం మహాత్మా జ్యోతి బాపూలే జయంతి సందర్భంగా ,స్థానిక ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, మాజీ మంత్రి పరసారత్నం తో కలిసి తిరుపతి బాలాజీ కాలేజీ సర్కిల్ లోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్.గోవింద రావుజాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ. మహాత్మా జ్యోతిరావు ఫూలే గొప్ప సామాజిక సంస్కర్త. ఆయన ఉన్నత ఆశయాలు, ఆచరణలు, ఆలోచనలు అన్నీ మనం ఆచరణలోకి తీసుకుని వచ్చి మనం మరింత అభివృద్ధి చెందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు. ఈ శుభ సందర్భంగా మహాత్మా జ్యోతిరావు ఫూలే జయంతి తిరుపతి జిల్లా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అన్నారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జ్యోతిరావు ఫూలే దేశానికి చేసిన సేవలు ఎనలేనివి అని తెలిపారు. వారి జయంతి సందర్భంగా ఈరోజు ఈ కార్యక్రమాన్ని జరుపుకోవడం జరిగిందనీ అని తెలిపారు. ఆయన సంఘ సంస్కర్త, మహిళలకు, బడుగు బలహీన వర్గాలకు దేశవ్యాప్తంగా ఎన్నో సంస్కరణలు తెచ్చిన సంస్కర్త మహాత్మా జ్యోతిరావు ఫూలే అని అన్నారు. మొట్టమొదటగా ‘మహాత్మా’ అని బిరుదు పొందిన ఏకైక వ్యక్తి మహాత్మా జ్యోతిరావు ఫూలే అని తెలిపారు. మహిళలను ముందడుగు వేయించాలని, చదువు నేర్పించాలని, బాలికలకు మొట్టమొదటగా ఒక స్కూల్ ను ఏర్పాటు చేసి, ఉపాధ్యాయురాలిగా మహాత్మా జ్యోతిరావు ఫూలే సతీమణి సావిత్రిబాయి ఫూలే గారిని అక్కడ నియమించి, ఆమె స్ఫూర్తితో ఎంతో మంది మహిళలకు చదువు నేర్పించిన గొప్ప వ్యక్తి మహాత్మా జ్యోతిరావు ఫూలే అని కొనియాడారు. మహిళలను మన ప్రధానమంత్రి మోదీ గారు కూడా గుర్తించి, చట్టసభల్లో 33 శాతం మహిళలకు ఇవ్వాలని,రేపు 16 నుంచి 19 వరకు ప్రత్యేక పార్లమెంట్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అందులో ఖచ్చితంగా ప్రధానమంత్రి మహిళలకు రిజర్వేషన్ కల్పించే బాధ్యత తీసుకుంటామని చెప్పడం జరిగిందనీ అన్నారు.. గౌరవ ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి స్థానిక సంస్థల ఎలక్షన్లలో కూడా 50 శాతం రిజర్వేషన్ కల్పించి, చట్టసభల్లో కూడా మోదీ తీసుకున్న నిర్ణయానికి మేమందరం కూడా బలపరుస్తున్నామని వారు తెలిపారని అన్నారు. ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి మహిళలకు 33 శాతం రిజర్వేషన్ చేయడానికి సుముఖంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి భరత్ కుమార్ రెడ్డి, బీసీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వేసవి సెలవుల్లో ఊర్లకు వెళ్లేవారికి గుడ్‌న్యూస్! స్పెషల్ ట్రైన్స్ టైమ్ టేబుల్ ఇదే!

వేసవిలో ప్రయాణికుల రద్దీని తగ్గించేందుకు భారతీయ రైల్వే చర్లపల్లి-సంత్రాగాచి మధ్య ప్రత్యేక రైళ్లను నడపనుంది. ఏప్రిల్, మే నెలల్లో నడిచే ఈ రైళ్లు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల మీదుగా వెళ్తాయి. 2ఏసీ, స్లీపర్, జనరల్ కోచ్‌లు అందుబాటులో ఉంటాయి. వేసవి సెలవుల్లో ఊర్లకు వెళ్లేవారికి గుడ్‌న్యూస్! స్పెషల్ ట్రైన్స్ టైమ్ టేబుల్ ఇదే!వేసవి కాలంలో ప్రయాణికుల రద్దీని తగ్గించేందుకు భారతీయ రైల్వే కీలక నిర్ణయం తీసుకుంది. చర్లపల్లి -- సంత్రాగాచి మార్గంలో ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు ప్రకటించింది. ఏప్రిల్ నెలలో పలు తేదీల్లో ఈ ప్రత్యేక సర్వీసులు అందుబాటులో ఉండనున్నాయి. రైల్వే వివరాల ప్రకారం.. రైలు నంబర్ 07668 చెర్లపల్లి నుంచి సంత్రాగాచి వరకు ఏప్రిల్ 16, 22, 26, 29 తేదీల్లో ఉదయం 10:30 గంటలకు బయలుదేరి, మరుసటి రోజు మధ్యాహ్నం 2:30 గంటలకు గమ్యస్థానానికి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో రైలు నంబర్ 07669 సంత్రాగాచి నుంచి చెర్లపల్లి వరకు ఏప్రిల్ 17, 23, 27, 30 తేదీల్లో సాయంత్రం 4:45 గంటలకు బయలుదేరి, మరుసటి రోజు రాత్రి 10:00 గంటలకు చేరుకుంటుంది.అదే విధంగా రైలు నంబంర్ 07671 చెర్లపల్లి--సంత్రాగాచి ప్రత్యేక రైలు ఏప్రిల్ 13, 17, 20, 24, 27, 30 తేదీల్లో నడవనుండగా, రైలు నంబర్ 07672 సంత్రాగాచి--చెర్లపల్లి ప్రత్యేక రైలు ఏప్రిల్ 14, 18, 21, 25, 28 తేదీలతో పాటు మే 1న కూడా నడపనున్నారు. ఈ ప్రత్యేక రైళ్లు నల్గొండ, మిర్యాలగూడ, గుంటూరు, విజయవాడ, ఏలూరు, రాజమండ్రి, సామర్లకోట, దువ్వాడ, విజయనగరం, శ్రీకాకుళం రోడ్, పలాస, బెర్హంపూర్, ఖుర్దా రోడ్, భువనేశ్వర్, కటక్, భద్రఖ్, బాలాసోర్, ఖర్గ్‌పూర్ వంటి ప్రధాన స్టేషన్లలో ఆగుతాయి.ప్రయాణికుల సౌకర్యార్థం ఈ రైళ్లలో 2ఏసీ, స్లీపర్, జనరల్ సెకండ్ క్లాస్ కోచ్‌లు అందుబాటులో ఉంటాయి. కొన్ని సర్వీసుల్లో స్లీపర్, జనరల్ కోచ్‌లు మాత్రమే ఉంటాయి. రైల్వే అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం, ఈ ప్రత్యేక రైళ్ల రిజర్వేషన్లు ఏప్రిల్ 12, 13 తేదీల్లో ఉదయం 8 గంటల నుంచి ప్రారంభమయ్యాయి. వేసవి సెలవుల్లో పెరిగే ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. మొత్తంగా ఈ ప్రత్యేక రైళ్లు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్ ప్రాంతాల మధ్య ప్రయాణించే వారికి ఉపశమనాన్ని కలిగించే అవకాశం ఉంది.



# తక్కువ ఖర్చుతో ఇల్లు కట్టాలనుకుంటే.. ఇదే సరైన ఐడియా, ట్రెండ్ కూడా

ఇల్లు కట్టాలంటే ఇటుకలు తప్పకుండా ఉపయోగించాలి. అంతే కాదు ఇటుకలకు తోడుగా సిమెంట్, కాంక్రీట్ వాటిని గోడలు కట్టడం కోసం ఎక్కువగా ఉపయోగించాల్సి ఉంటుంది. కాని మారుతున్న కాలానికి అనుగూణంగా టెక్నాలజీని ఉపయోగించి ఖర్చు తక్కువతో ఇల్లు కట్టేందుకు ఇంటర్ లాక్ ఇటుకలు బెస్ట్ ఆప్షన్‌గా మారాయి. ఇల్లు కట్టడం అనేది ఇప్పుడు ఒక మంచి ట్రెండ్ అవుతోంది. సాధారణ ఇటుకలతో పోలిస్తే వీటి వల్ల చాలా ఉపయోగాలు ఉన్నాయి. సిమెంటు వాడకం తక్కువ ఈ ఇటుకలు ఒకదానికొకటి లాక్ అయ్యేలా ఉంటాయి కాబట్టి గోడలు కట్టేటప్పుడు వరుసల మధ్య సిమెంటు మిశ్రమం వాడాల్సిన అవసరం ఉండదు. కేవలం పునాది, పిల్లర్లు పైన బీమ్స్ దగ్గర మాత్రమే సిమెంటు వాడతారు.ప్లాస్టరింగ్ అవసరం లేదు ఈ ఇటుకలు చూడటానికి చాలా ఫినిషింగ్‌తో ఉంటాయి. కాబట్టి గోడలకు ప్లాస్టరింగ్ చేయకుండానే నేరుగా పెయింట్ వేసుకోవచ్చు. దీనివల్ల ఖర్చు బాగా తగ్గుతుంది. దీనికి సంబంధించి మేస్త్రి నాగేష్ లోకల్ 18తో మరికొన్ని వివరాలు షేర్ చేసుకున్నారు. ఇల్లు కట్టాలంటే ఇటుకలు తప్పకుండా ఉపయోగించాలి. అంతే కాదు ఇటుకలకు తోడుగా సిమెంట్, కాంక్రీట్ వాటిని గోడలు కట్టడం కోసం ఎక్కువగా ఉపయోగించాల్సి ఉంటుంది. కాని మారుతున్న కాలానికి అనుగూణంగా టెక్నాలజీని ఉపయోగించి ఖర్చు తక్కువతో ఇల్లు కట్టేందుకు ఇంటర్ లాక్ ఇటుకలు బెస్ట్ ఆప్షన్‌గా మారాయి. ఉమ్మడి అనంతపురం జిల్లా కదిరి వాసి నాగేష్ మాట్లాడుతూ ఈ ఇటుకలు ప్రస్తుతానికి చాలా గట్టిగానే ఉన్నాయని.. వర్షం, ఎండకు అన్నిటికి తట్టుకునే స్థాయిలో వీటిని తయారు చేస్తున్నట్లుగా వివరించారు. అయితే ఈ




ఇంటర్లాక్ ఇటుకుల వల్ల మామూలుగా నిర్మించుకునే ఇటుకల కంటే ఈ ఇటుకులతో నిర్మాణ సమయం ఆదా మామూలు ఇటుకలతో పోలిస్తే ఈ ఇటుకలతో గోడలు చాలా వేగంగా కట్టవచ్చు. ఖర్చు తగ్గుతుంది. ప్లాస్టరింగ్ సిమెంటు ఖర్చులు తగ్గడం వల్ల మొత్తం నిర్మాణ వ్యయంలో 20% నుండి 30% వరకు ఆదా అయ్యే అవకాశం ఉందంటున్నారు. 10 ఏళ్లలో ఎప్పుడూ లేనిది ఇప్పుడే ఎందుకు ఇలా? ఉద్యోగుల్లో మళ్లీ కరోనా టైమ్‌లోని టెన్షన్, నిర్మలా సీతారామన్‌కు లేఖ! బ్రతికున్నప్పుడు అప్పులు.. చనిపోయాక కోటీశ్వరుడు.. మైఖేల్ జాక్సన్ చివరి రోజులు నరకం.. ఇప్పుడు ఆయన ఆస్తిని ఎవరు అనుభవిస్తున్నారో తెలుసా? 'మిర్చీ' సినిమా విలన్ గుర్తున్నాడా?.. ఆయన భార్య తెలుగులో తోపు హీరోయిన్.. పవన్ కళ్యాణ్‌తో డిజాస్టర్ సినిమా చేసింది..! బంగారంపై గోల్డ్ లోన్ తీసుకునే వారికి ఎగిరి గంతేసే భారీ శుభవార్త.. ఏటీఎంకు వెళ్లి 20 నిమిషాల్లోనే అకౌంట్‌లోకి డబ్బులు పొందండి! అంతే కాదు ఈ ఇటుకల తయారీలో వాడే పదార్థాల వల్ల ఇల్లు వేసవిలో చల్లగా ఉంటుంది. పర్యావరణ హితం వీటిని కాల్చాల్సిన అవసరం ఉండదు (ఎఅస్త్రష్ట్ర-జూతీవంంబతీవ ఏశీఏజూతీవంంఅశీఅ). కాబట్టి కాలుష్యం ఉండదు. అయితే గమనించవలసిన జాగ్రత్తలు ఏమిటంటే నిపుణులైన మేస్త్రీలు ఈ ఇటుకలతో ఇల్లు కట్టడం కొంచెం భిన్నంగా ఉంటుంది. కాబట్టి దీనిపై అవగాహన ఉన్న మేస్త్రీలనే ఎంచుకోవాలి.నాణ్యత పరీక్ష ఇటుకలు కొనేటప్పుడు అవి సరిగ్గా లాక్ అవుతున్నాయా లేదా వాటి గట్టిదనాన్ని (స్త్రతీవఅస్త్రష్ట్ర) సరిచూసుకోవాలి. మీరు ఒక అంతస్తు కంటే ఎక్కువ కట్టాలనుకుంటే తప్పనిసరిగా పిల్లర్లు బీమ్స్ (ఖీతీఎవఎ స్త్రతీబఏబతీవ) వేయడం సురక్షితం అంటున్నారు అనంతపురం జిల్లాకు చెందిన తాపీ మేస్త్రి నాగేష్. ఇంటర్ లాక్ ఇటుకలతో ఇల్లు కట్టాలనుకునే వారికి ఏదైనా సందేహం, నాణ్యత ప్రమాణాల గురించి తెలిసుకోవాలని అనిపిస్తే తన ఫోన్ నంబర్ 8008790261కి కాల్ చేసి తెలుసుకోవచ్చని సూచిస్తున్నారు. తక్కువ ఖర్చుతో ఇల్లు కట్టాలనుకుంటే.. ఇదే సరైన ఐడియా, ట్రెండ్ కూడా మరింత చదవండి

# మహిళల కోసం కేంద్ర ప్రభుత్వం అద్భుత అవకాశం...



డిజిటల్ ప్రపంచంలో మహిళలకు కొత్త అవకాశాలు ఎలా తెరుచుకుంటున్నాయో చూపించే మంచి ఉదాహరణ వుమెనియా కార్యక్రమం. ఇది మహిళలు తమ ప్రతిభను పెద్ద మార్కెట్‌లో చూపించుకునే మార్గాన్ని సులభం చేస్తోంది. మహిళల కోసం కేంద్ర ప్రభుత్వం అద్భుత అవకాశం... ఇప్పటికే 2.1 లక్షల మంది చేరారు. మహిళల కోసం కేంద్ర ప్రభుత్వం అద్భుత అవకాశం... ఇప్పటికే 2.1 లక్షల మంది చేరారు వుమెనియా అనే ఇనిషియేటివ్ ద్వారా మహిళా ఎంట్రప్రెన్యూర్స్, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ (ఎస్‌హెచ్‌జీస్) తమ ఉత్పత్తులను ప్రభుత్వ కొనుగోలుదారులకు నేరుగా అమ్మగలుగుతున్నారు. ఇది జిఈఎం ప్లాట్‌ఫామ్ ద్వారా జరుగుతుంది. ఇందులో హ్యాండీక్రాఫ్ట్స్, హ్యాండ్లూమ్, జ్యూట్, కాయిర్, హోమ్ డెకోర్, ఆఫీస్ ఫర్నిషింగ్స్ వంటి విభాగాలు ఉన్నాయి. 2025-26 ఆర్థిక సంవత్సరంలో 2.1 లక్షల మహిళ ఎంఎస్‌ఈలు జిఈఎంలో నమోదు అయ్యి, 13.7 లక్షల ఆర్డర్లు సాధించారు. ప్రభుత్వ ఈ మార్కెట్‌ప్లేస్ (జిఈఎం) అనేది ఒక ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్. ఇందులో సెంట్రల్, స్టేట్ మినిస్ట్రీలు, డిపార్ట్‌మెంట్లు, ఆర్గనైజేషన్స్, పబ్లిక్ సెక్టార్ యూనిట్స్, పంచాయతీలు, కోఆపరేటివ్స్ తమ అవసరాల కోసం వస్తువులు, సేవలు కొనుగోలు చేస్తాయి. 2016లో "మినిమమ్ గవర్నమెంట్, మాక్సిమమ్ గవర్నెన్స్" అనే విజన్‌తో ఇది ప్రారంభమైంది. ఇది పేపర్‌లెస్, క్యాష్‌లెస్, కాంటాక్ట్‌లెస్ విధానంలో పనిచేస్తుంది. దేశమంతటా ఉన్న విక్రేతల నుంచి నేరుగా కొనుగోలు చేయడం సులభమైంది. భారతదేశంలో పబ్లిక్ ప్రొక్యూర్‌మెంట్ ఒక పెద్ద మార్కెట్. జిఈఎం ద్వారా డిజిటల్ కొనుగోళ్లు పెరగడంతో పారదర్శకత పెరిగింది.

# రైలు ప్రయాణికులకు బ్యాడ్ న్యూస్!



రైలు ప్రయాణికులకు బ్యాడ్ న్యూస్! ఏప్రిల్ 28 నుండి ఈ రైళ్లు బంద్.. మీ టికెట్ క్యాన్సిల్ అయిందేమో చూసుకోండి! ట్రైన్స్, రైళ్లు, దక్షిణ మధ్య రైల్వేస్, రైల్వేస్, రైలు, ట్రైన్ క్యాన్సిల్ రైలు ప్రయాణికులకు చేదువార్త! విజయవాడ డివిజన్ పరిధిలోని రాయనపాడు యార్డ్ రీమోడలింగ్ పనుల కారణంగా దక్షిణ మధ్య రైల్వే భారీ నిర్ణయం తీసుకుంది. ఏప్రిల్ 28 నుండి మే 5 వరకు పలు కీలక రైళ్లను రద్దు చేస్తున్నట్లు అధికారిక ప్రకటన విడుదల చేసింది. మీరు ఈ తేదీల్లో ప్రయాణం ప్లాన్ చేసుకుంటున్నారా? అయితే ఏ రైళ్లు రద్దు అయ్యాయో, ఆ వివరాలేంటో ఇప్పుడే తెలుసుకోండి! ట్రైన్స్, రైళ్లు, దక్షిణ మధ్య రైల్వేస్, రైల్వేస్, రైలు, ట్రైన్ క్యాన్సిల్ దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని విజయవాడ -- దువ్వాడ సెక్షన్‌లో రాయనపాడు యార్డ్ రీమోడలింగ్ పనులు చేపట్టనున్నారు. ఈ నాన్-ఇంటర్‌లాకింగ్ పనుల కారణంగా రైళ్ల రాకపోకలకు ఆటంకం కలగనుంది. ప్రయాణికుల భద్రత, రైల్వే వ్యవస్థ ఆధునీకరణలో భాగంగా ఈ పనులను అత్యంత ప్రాధాన్యతతో నిర్వహిస్తున్నట్లు రైల్వే అధికారులు వెల్లడించారు. ట్రైన్స్, రైళ్లు, దక్షిణ మధ్య రైల్వేస్, రైల్వేస్, రైలు, ట్రైన్ క్యాన్సిల్ రద్దు చేసిన రైళ్లలో విజయవాడ నుండి సికింద్రాబాద్, గుంటూరు, భద్రాచలం వంటి ప్రధాన నగరాలకు వెళ్లే సర్వీసులు ఉన్నాయి.

# ఫ్లిప్‌కార్ట్ భారీ శుభవార్త.. కస్టమర్లకు రూ.10 లక్షల లోన్!




మీ ఫోన్‌లో ఫ్లిప్‌కార్ట్ యాప్ ఉందా? అయితే మీకు గుడ్ న్యూస్. మీరు ఏకంగా రూ. 10 లక్షల వరకు లోన్ పొందొచ్చు. ఎలానో తెలుసుకోండి. మీరు లోన్ తీసుకోవాలని అనుకుంటున్నారా? అయితే గుడ్ న్యూస్. మీ ఫోన్‌లో ఫ్లిప్‌కార్ట్ ఉంటే చాలు.. ఏకంగా రూ.10 లక్షల వరకు లోన్ పొందొచ్చు. ఎలా అని అనుకుంటున్నారా? అయితే ఈ వివరాలు తెలుసుకోవాల్సిందే. ప్రముఖ ఇ-కామర్స్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్ కేవలం వస్తువుల విక్రయానికే, ఆన్‌లైన్ షాపింగ్‌కు మాత్రమే పరిమితం కాకుండా, ఇప్పుడు తన వినియోగదారులకు ఆర్థికంగా అండగా నిలిచేందుకు కూడా సిద్ధమైంది. పలు ఫైనాన్స్ కంపెనీలతో కలిసి ఫ్లిప్‌కార్ట్ రూ. 10 లక్షల వరకు వ్యక్తిగత రుణాలను (ప్రవతీంశీఅఖశ్రీ రాశ్రీఖఅం) అందిస్తోంది. అత్యవసర ఆర్థిక అవసరాల కోసం బ్యాంకులకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, యాప్ ద్వారానే ఈ రుణం పొందే వెసులుబాటు ఉండటం విశేషం. ఇక్కడ ఫ్లిప్‌కార్ట్ నేరుగా రుణాలు ఇవ్వదు. ఇది మీడియేటర్ మాత్రమే. ఫైనాన్స్ కంపెనీలు లేదా బ్యాంకులు రుణాలు ఇస్తాయి. డబ్బు, లోన్, ఫ్లిప్‌కార్ట్, సూపర్ క్యాష్, పర్సనల్ లోన్ ఫ్లిప్‌కార్ట్ యాప్‌లోని సమాచారంప ప్రకారం.. ఈ పర్సనల్ లోన్ కేవలం నిమిషాల వ్యవధిలోనే ఆమోదం పొందుతుంది. అర్హత కలిగిన వినియోగదారులకు గరిష్టంగా రూ. 10 లక్షల వరకు లోన్ ఇచ్చేలా ఎల్‌అండ్‌టీ ఫైనాన్స్‌తో భాగస్వామ్యం కుదుర్చుకుంది. ఎటువంటి ఫిజికల్ డాక్యుమెంటేషన్ లేకుండా, పూర్తి డిజిటల్ ప్రక్రియ ద్వారా ఈ రుణాన్ని పొందవచ్చు. ఇది ముఖ్యంగా జీతం పొందే ఉద్యోగులకు , ఇప్పటికే ఫ్లిప్‌కార్ట్ సేవలను వాడుతున్న వారికి మంచి అవకాశం. ఫ్లిప్‌కార్ట్ నుంచి పర్సనల్ లోన్ ఎలా పొందాలో ఇప్పుడు తెలుసుకుందాం. మీరు ముందుగా ఫ్లిప్‌కార్ట్ యాప్‌లోకి వెళ్లాలి. అక్కడ కింద అకౌంట్ అనే ఆప్షన్ ఎంచుకోవాల్సి. ఆ తర్వాత మీకు ఫైనాన్స్ ఆప్షన్స్ కనిపిస్తాయి. ఇందులో ప్రిఅప్రూవ్డ్ సూపర్ క్యాష్ బ్యాలెన్స్ అనే ఆప్షన్ ఉంటుంది. దీనిపై క్లిక్ చేయాలి. ఇప్పుడు రూ.10 లక్షల వరకు లోన్ పొందొచ్చనే ఆప్షన్ మీకు కనిపిస్తుంది. ఇందులో మీరు మూడు స్టెప్‌లు పూర్తి చేయాల్సి ఉంటుంది. మొదటగా మీ వివరాలను అందించాల్సి ఉంటుంది. పేరు, పాన్ కార్డు వంటి వివరాలు ఇవ్వాలి. తర్వాత మీ లోన్ అర్హత అనేది తెలుస్తుంది. మీకు ఎలిజిబిలిటీ ఉంటే.. ఎంత వరకు లోన్ పొందొచ్చొ మీకు కనిపిస్తుంది.




లేదంటే లేదు. మీకు అర్హత వస్తే.. ఎంత మొత్తం లోన్ పొందాలని అనుకుంటున్నారో.. సెలెక్ట్ చేసుకోవాలి. తర్వాత ప్రొసీడ్ కొట్టాలి. ఇప్పుడు మీకు ఈఎంఐ ఆప్షన్లు కనిపిస్తాయి. మీకు నచ్చిన టెన్యూర్, ఈఎంఐ ఆప్షన్ ఎంచుకోవచ్చు. తర్వాత ఓకే చేయాలి. 5/7

**డబ్బు, లోన్, ఫ్లిప్‌కార్ట్, సూపర్ క్యాష్, పర్సనల్ లోన్**

ఇక చివరి స్టెప్. ఇక్కడ మీరు లోన్ ఈఎంఐ ఆటోమెటిక్‌గా కట్ అవ్వడానికి మీ బ్యాంక్ అకౌంట్ నుంచి డబ్బులు కట్ చేసుకునేందుకు ఫైనాన్స్ కంపెనీకి అనుమతి ఇవ్వాలి. డెబిట్ కార్డు అవసరం అవుతుంది. ఈ ప్రాసెస్ పూర్తి చేస్తే తర్వాత మీ అకౌంట్‌లోకి డబ్బులు జమ అవుతాయి. ఇలా మీరు సులభంగానే లోన్ పొందొచ్చు. డబ్బు, లోన్, ఫ్లిప్‌కార్ట్, సూపర్ క్యాష్, పర్సనల్ లోన్ రుణ రేట్ల విషయానికి వస్తే, ఫ్లిప్‌కార్ట్ లోన్లపై వడ్డీ సుమారు 9.99 శాతం నుండి ప్రారంభమవుతుంది. మీ క్రెడిట్ హిస్టరీ , ఆదాయాన్ని బట్టి ఈ రుణ రేటు 22 శాతం వరకు మారవచ్చు. లోన్ తిరిగి చెల్లించడానికి 7 నెలల వరకు గడువును (వఅబతీవ) ఎంచుకోవచ్చు. దీనివల్ల నెలకు కట్టే ఈఎంఐ భారం కూడా తక్కువగా ఉంటుంది. ప్రాసెసింగ్ ఫీజు కూడా లోన్ మొత్తంలో 2 శాతం వరకు ఉండొచ్చు. డబ్బు, లోన్, ఫ్లిప్‌కార్ట్, సూపర్ క్యాష్, పర్సనల్ లోన్ పెళ్లిళ్లు, వైద్య ఖర్చులు, ఇంటి మరమ్మతులు లేదా విద్యా అవసరాల కోసం అత్యవసరంగా డబ్బు కావాలనుకునే వారికి ఫ్లిప్‌కార్ట్ రూ. 10 లక్షల లోన్ ఒక మంచి ఎంపిక. అయితే లోన్ తీసుకునే ముందు వడ్డీ రేట్లు, ప్రాసెసింగ్ ఫీజు , ఇతర షరతులను జాగ్రత్తగా చదవాలి. సకాలంలో ఈఎంఐలు చెల్లిస్తే మీ సిబిల్ స్కోర్ పెరిగి, భవిష్యత్తులో మరింత ఎక్కువ లోన్ పొందే అవకాశం ఉంటుంది.

# అంతుచిక్కని బంగారం ధరలు... రాత్రికి రాత్రే ఎందుకీ మార్పు?

బంగారం ధరల ట్రెండ్ అస్సలు అంతుచిక్కట్లేదు. కొద్ది రోజులుగా ఇదే పరిస్థితి. పెరిగితే భారీగా పెరుగుతున్నాయి. తగ్గితే అంతే భారీగా తగ్గుతున్నాయి. దీంతో బంగారం ధర ఎటువైపు పయనిస్తుందో పసిగట్టలేకపోతున్నారు. వచ్చేవారమే అక్షయతృ ఎవ్వర్రా మీరు ఇంత చిల్లరగా ఉన్నారు..! కార్లతో కొట్టుకున్న స్నేహితుల అచ్చం భారీ బడ్జెట్ యాక్షన్ సినిమా క్లైమాక్స్‌ను తలపించేలా జరిగిన ఓ భయంకరమైన ఘటన ఇప్పుడు సోషల్ మీడియాలో సెన్సేషన్ సృష్టిస్తోంది. 40ఏళ్ల వనవాసం తర్వాత ఇంటికి మావోయిస్టు అగ్రనేత.. అన్న అంటూ జనం ఆత్మీయ స్వాగతం 40 సంవత్సర తర్వాత స్వగ్రామానికి చేరుకున్న మాజీ మావోయిస్టు దేవ్ జీ(తిపిరి తిరుపతి)కిఘన స్వాగతం పలికారు ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజలు. ఒకప్పుడు కలిసే ఉన్న ఈ జిల్లా ఇప్పుడు జగిత్యాల జిల్లాగా విభజించబడింది. ఈ జిల్లాలోని కోరుట్లలో భావోద్వేగ దృశ్యాలు చోటుచేసుకున్నాయి. ఎవరా వ్యక్తి నర్సింగ్ విద్యార్థినిపై అత్యాచారం.. గ్యాంగ్ రేప్ చేసి చివరికి ఆ అమ్మాయిని ఏం చేశారో తెలుసా.. వరంగల్ రాయపర్తి గిరిజన తండాలో 21 ఏళ్ల యువతి సామూహిక అత్యాచారం అనంతరం అనుమానాస్పద మృతి, కుటుంబం ఆత్మహత్య కాదని ఆరోపణలు, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభం భారీగా తగ్గనున్న గ్యాస్ సిలిండర్ ధర.. మోదీ ప్లాన్ అదిరింది.. ఏకంగా రూ. రూ. 317 ధమాల్.. ఎల్పీజీ, పీఎన్‌జీలపై పన్నులను తొలగించాలని కోరుతూ వాణిజ్య, పారిశ్రామిక మండలి ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి లేఖ రాసింది. పన్నును తొలగిస్తే గ్యాస్ ధరలు తగ్గి, సామాన్యులకు బిగ్ రిలీఫ్ ఉంటుందని ఆ సంస్థ పేర్కొంది. యుద్ధం ఆగింది.. సీజ్ ఫైర్ ముందు అసలేం జరిగింది ? బాబోయ్.. మాకొద్దు బంగారం అంటున్న మహిళలు.. రేటు పెరిగినందుకు కాదు.. అసలు కారణం ఇదే! ఎంత బంగారం ఉన్న మహిళలకు ఇంకా బంగారం కొనాలని ఉంటుంది. బంగారం కొనిస్తామని భర్తలు అంటున్న వద్దంటున్నారు. కారణం బంగారం రేటు పెరగడం కాదంట. ఎందుకు మహిళలు బంగారం వద్దంటున్నారో తెలుసుకుందాం. మరణించిన వారికి జీతాలు! కరీంనగర్ పోలీస్ శాఖలో రూ. 1.40 కోట్ల భారీ కుంభకోణం.. వెలుగులోకి షాకింగ్ నిజాలు! మరణించిన సహోద్యోగుల పేరుతో గత నాలుగేళ్లుగా ప్రభుత్వ ఖజానాను కొల్లగొడుతున్న వైనం వెలుగులోకి రావడంతో పోలీస్ శాఖ ఒక్కసారిగా ఉలిక్కిపడింది. ఇవాళ ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో ఉన్న అప్‌డేట్స్,



# కూతురుతో కలకత్తాపురిలో..



సంక్రాంతి విజయం 'మన శంకర వరప్రసాద్‌గారు'తో ఈ ఏడాది శుభారంభాన్ని పలికారు అగ్ర కథానాయకుడు చిరంజీవి. ఆయన తదుపరి చిత్రం 'విశ్వంభర' కూడా ఈ ఏడాదే విడుదల కానున్నది. ఇదిలావుంటే.. కేఎస్ రవీంద్ర(బాబీ) దర్శకత్వంలో చిరంజీవి ఓ చిత్రాన్ని చేయనున్న విషయం తెలిసిందే. ఈ సినిమా షూటింగ్ త్వరలోనే మొదలుకానున్నది. బ్లాక్‌బస్టర్ 'వాల్తేరు వీరయ్య'తో బ్రదర్ సెంటిమెంట్‌తో ఆడియన్స్‌ని ఆకట్టుకున్న దర్శకుడు బాబీ.. ఈ సారి మెగాస్టార్‌లో అద్భుతమైన తండ్రిని ఆవిష్కరించనున్నారట. తండ్రీ-కూతుళ్ల సెంటిమెంట్ చుట్టూ ఈకథ నడుస్తుందని, అలాగే, కోల్‌కతా నగర నేపథ్యంలో ఈ సినిమా సాగుతుందని విశ్వసనీయ సమాచారం. పవర్‌ఫుల్ మాఫియా బ్యాక్‌డ్రాప్‌లో రూపొందనున్న ఈ చిత్రంలో మెగాస్టార్ కూతురి పాత్రకు 'జీనియస్'ఫేం అనస్వర రాజన్‌ని ఎంపిక చేసినట్టు తెలిసింది. గతంలో కోల్‌కతా నేపథ్యంలో కూతురిని అన్వేషించే తండ్రిగా 'చూడాలని ఉంది' చేశారు చిరంజీవి. ఈసారి టీనేజ్‌లో ఉన్న అమ్మాయి తండ్రిగా అదే కోల్‌కతా బ్యాక్‌డ్రాప్‌లో కనిపిస్తారన్నమాట. మెగా అభిమానులకు ఇది నిజంగా ఉత్సాహాన్ని నింపే వార్తే.



# తిమ్మరాజుపల్లి జ్ఞాపకాలు

'సమ్మర్ వెకేషన్‌కి ఊరికెళ్లినట్టే, ఈ సారి మా 'తిమ్మరాజుపల్లి'కి రండి. మీ ఊరు గుర్తొస్తుంది. నాటి జ్ఞాపకాలు గుర్తొస్తాయి. ముఖ్యంగా 50ఏళ్లు దాటిన వారికి మా సినిమా బాగా నచ్చుతుంది. టీవీ కొనేందుకు, టీవీ చూసేందుకు వారెలా స్ట్రగుల్స్ పడ్డారు? ఎలాంటి అనుభూతికి లోనయ్యారు? అనేది వాళ్లకు మరోసారి గుర్తొస్తుంది. అలాగే 30, 40 ఏళ్ల వాళ్లకు కూడా సినిమా బాగా నచ్చుతుంది. ఎందుకంటే వాళ్లు టీవీ తొలి వీక్షకులు కాబట్టి. మొత్తంగా ఈ సినిమా ఓ జ్ఞాపకాల దొంతర. మేం కష్టపడ్డామని సినిమా చూడమని చెప్పను. ఈ మూవీ ట్రైలర్, సాంగ్స్, కంటెంట్ చూడండి. నచ్చితే థియేటర్స్‌కి వెళ్లి చూడండి' అని కిరణ్ అబ్బవరం అన్నారు. కొత్త ప్రతిభను పరిచయం చేయాలనే దృక్పథంతో తన కేఏ ప్రొడక్షన్స్ పతాకంపై సుమైనా స్టూడియోస్‌తో కలిసి కిరణ్ అబ్బవరం నిర్మించిన వైవిధ్యకథాచిత్రం 'తిమ్మరాజుపల్లి టీవీ'. సాయితేజ్, వేద జలంధర్ జంటగా నటించారు. వి.మునిరాజు దర్శకుడు. గ్రామీణ నేపథ్యంలో సాగే ఈ పీరియాడిక్ డ్రామా ఏప్రిల్ 17న థియేట్రికల్ రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ సినిమా ట్రైలర్ రిలీజ్ ఈవెంట్లో కిరణ్ అబ్బవరం మాట్లాడారు. ఇంకా ఈ సినిమాలో భాగం అయినందుకు చిత్రబృందమంతా ఆనందం వ్యక్తం చేసింది.

# పర్సంటేజీ విధానంపై వివాదం..
# మే 1 నుంచి థియేటర్ల బంద్ యోచన



మల్టీప్లెక్స్‌ల తరహాలోనే సింగిల్ స్క్రీన్ థియేటర్లలో కూడా పర్సంటేజీ విధానంలో సినిమాల్ని ప్రదర్శించాలని తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ ఇటీవల నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. హైదరాబాద్‌లోని 23 సింగిల్ స్క్రీన్స్ థియేటర్ల యజమానుల డిమాండ్‌ను పరిగణనలోకి తీసుకొని తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ ఈ నిర్ణయాన్ని తీసుకున్నది. దీనిని నిర్మాతల గిల్డ్ వ్యతిరేకించింది. థియేటర్లకు పర్సంటేజీ ఇవ్వడం కుదరదని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్, నిర్మాతల గిల్డ్ మధ్య వివాదం మరింత పెద్దదయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. తమ నిర్ణయాన్ని కాదని నిర్మాతల గిల్డ్ స్పందించడంపై ఫిల్మ్ ఛాంబర్ ఆగ్రహంగా ఉంది. ఈ నేపథ్యంలో పర్సంటేజీ విధానం అమలుపై ఈ నెల 30లోగా తుది నిర్ణయం తీసుకోవాలని, లేకుండా మే 1 నుంచి సింగిల్ స్క్రీన్ థియేటర్లను బంద్ చేసే ఆలోచనలో ఉన్నామని తెలంగాణ ఫిల్మ్ ఎగ్జిబిటర్స్ సంఘం హెచ్చరించింది. ఈ నేపథ్యంలో ఈ వివాదం ఎలాంటి మలుపులు తీసుకుంటుందోనని సినీ వర్గాల్లో ఆందోళన నెలకొన్నది.




# అంచనాలన్నీ నిజమయ్యాయి!

'మేము ప్రేమతో ఈ సినిమా చేశాం. మీరు కూడా ప్రేమతో చూశారు. నాకు మరో సక్సెస్ ఇచ్చినందుకు ప్రేక్షకులకు కృతజ్ఞతలు' అన్నారు అడివి శేష్. ఆయన కథానాయకుడిగా షానియల్ డియో దర్శకత్వంలో సుప్రియా యార్లగడ్డ నిర్మించిన 'డెకాయిట్' చిత్రం శుక్రవారం ప్రేక్షకుల ముందు కొచ్చింది. హైదరాబాద్‌లో ప్రేక్షకులతో కలిసి చిత్రబృందం సినిమాను వీక్షించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో అడివి శేష్ మాట్లాడుతూ.. విడుదలైన అన్ని కేంద్రాల నుంచి సినిమాకు పాజిటివ్ రెస్పాన్స్ వస్తున్నదని, త్వరలో చాలా నగరాలు తిరిగి ప్రేక్షకుల్ని కలుసుకునేందుకు సన్నాహాలు చేస్తున్నామని చెప్పారు. సినిమాలో తాను పోషించిన సరస్వతి పాత్ర అందరికీ నచ్చిందని కథానాయిక మృణాల్ ఠాకూర్ ఆనందం వ్యక్తం చేసింది. ఈ సినిమా విషయంలో తాము పెట్టుకున్న అంచనాలన్నీ నిజమయ్యాయని దర్శకుడు షానియల్ డియో తెలిపారు.



# క్రీడా స్ఫూర్తిని రగిలించే రంజీ

యువ నటుడు ఆర్య హీరోగా రూపొందుతున్న స్పోర్ట్స్ యాక్షన్ థ్రిల్లర్ 'రంజీ'. పోలూరు కృష్ణ దర్శకుడు. మురుకుంట్ల అరవింద్, విజయభారతి నిర్మాతలు. ఈ సినిమా తొలి షెడ్యూల్ పూర్తి చేసుకున్నది. శుక్రవారం హీరో ఆర్య పుట్టినరోజు సందర్భంగా ఈ సినిమా టైటిల్‌తోపాటు ఫస్ట్‌లుక్ పోస్టర్‌ని మేకర్స్ విడుదల చేశారు. ఇంటెన్స్, పవర్‌ఫుల్ ప్రెజెన్స్‌తో కనిపిస్తున్న ఆర్యను ఈ పోస్టర్‌లో చూడొచ్చు. ఈ పాత్ర ఎంత ప్రభావవంతంగా ఉండబోతుందో ఈ ఫస్ట్‌లుక్ పోస్టర్ చెబుతున్నది. వ్రంజనా పాండ్య కథా నాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో దశరథ్, వాసుకి, ఆడుకాలం నరేన్, సమ్మెట గాంధీ కీలక పాత్రదారులు. ఈ చిత్రానికి కెమెరా: రామ్ కె.మహేశ్, సంగీతం: రధన్, సమర్పణ: ఆకృతి నంద.



# 1985 నాటి సర్కార్ బాయి

శ్రీరామ్ నిమ్మల, సాయికీర్తన జంటగా నటిస్తున్న 'సర్కార్ బాయి' చిత్రం శుక్రవారం సికింద్రాబాద్ గణేష్ దేవాలయంలో ప్రారంభమైంది. లారా దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని తుమ్మల ప్రపుల్ రాంరెడ్డి నిర్మిస్తున్నారు. ముహూర్తపు సన్నివేశానికి దాస్య నాయక్ క్లాప్‌నివ్వగా, నిర్మాత కెమెరా స్విఛాన్ చేశారు. తెలంగాణ సామాజిక నేపథ్య కథాంశమిదని, 1985లో జరిగిన నీటి గొడవలు, కుల వివక్షత వంటి అంశాల ఆధారంగా తెరకెక్కిస్తున్నామని తెలిపారు. ఈ నెలలోనే రెగ్యులర్ షూటింగ్ ప్రారంభిస్తామని నిర్మాత తుమ్మల ప్రపుల్ రాంరెడ్డి తెలిపారు. బాహుబలి ప్రభాకర్, నాగమహేష్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: కె.శివా, దర్శకత్వం: లారా.